


# చదువే ధ్యేయంగా బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలి


**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 14.

చదువే ధ్యేయంగా బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన

2వ పేజీలో..

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 15, నవంబర్ 2025 | 16 పేజీలు

# ప్రమాదాల నివారణపై.. ఫోకస్




## బ్లాక్ స్పాట్లను గుర్తించిన అధికారులు

- రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు
- ప్రమాద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు
- అవగాహన కల్పించేలా చర్యలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగుతుంది. రహదారులన్నీ వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటున్నాయి. ప్రజల అవసరాలు పెరుగుతుండడంతో ప్రయాణాలు కూడా అధికమయ్యాయి. ఒక పని నిమిత్తం బయలుదేరిన వారు తిరిగి వెంటనే పని పూర్తి చేసుకొని ఇంటి ముఖం పడుతున్నారు. సొంత వాహనాలు లేని వ్యక్తి అంటూ లేరు. ద్విచక్ర వాహనము, నాలుగు చక్రాల వాహనాలు ఎంతో మందికి ఉన్నాయి. దీంతో పనుల నిమిత్తం ప్రయాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో రహదారులపై రద్దీ పెరుగుతుంది. దీంతో పలుచోట్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జాతీయ రహదారులతోపాటు, గ్రామీణ రహదారులపై కూడా పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ అధికారులు ఫోకస్ పెట్టారు. రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ యజమానులను పోగొట్టుకున్న వారి పరిస్థితి సమస్యలకు దారితీస్తుంది. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టారు. జిల్లా పోలీసు అధికారులు జిల్లా స్థాయిలో జాతీయ రహదారులు, గ్రామీణ రహదారులపై 43 చోట్ల బ్లాక్ స్పాట్స్ గుర్తించారు. బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా జిల్లా ఎస్పీ నరసింహ రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. 43 రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయించారు. ఒక్కొక్క కమిటీలో 11 మంది సభ్యులుగా ఉంటారు. వీరంతా 43 బ్లాక్ స్పాట్ల వద్ద

2 లో..

- నిధులు లేక నీరసించిన స్థానిక సంస్థలు
- ప్రత్యేక పాలనలో పంచాయతీల నిర్వహణ అస్త వ్యస్థం
- నిధులుండి తీసుకోకుండానే తాళాలు
- ఆర్థిక శాఖ అనుమతిస్తేనే నిధులు డ్రా
- పల్లెల్లో పేరుకుపోతున్న మౌలిక సమస్యలు
- నిధులు లేక మొహం చాటేస్తున్న ప్రత్యేక అధికారులు




2 లో..

# పెను సంక్షోభంలో.. పట్టుకొమ్మలు

**నిధులు ఉన్నా... తీయడానికి తాళం!**

పంచాయతీల ఖాతాల్లో నిధులు ఉన్నప్పటికీ ఆర్థిక శానుంచి అనుమతి రాకుండా ఒక్క రూపాయి కూడా డ్రాచేసుకోలేని పరిస్థితి నెలకొంది. గ్రామపంచాయతీల, మున్సిపాలిటీల్లో కనీసం వీధి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** పట్టుగొమ్మల పల్లె పంచాయతీలు ఇప్పటి వరకు ఎప్పుడూ చూడని విధంగా ఆర్థిక సంక్షోభంలోకూరుకుపోయాయి. నిధుల ప్రవాహం ఆగిపోవడంతోఇప్పటికే నీరసంగా ఉన్న పంచాయతీల వ్యవస్థ పూర్తిగాస్తబ్దుగా మారిపోయింది. ప్రత్యేక పర్యవేక్షణ పేరుతోనియమించిన అధికారులుకూడాచేతులెత్తేయడంతోగ్రామీణ పరిపాలన దెబ్బతింటోంది.



2వ పేజీలో..

# రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

- అవినీతి ఆరోపణలపై ఆకస్మిక తనిఖీలు
- రూ. 63,160 నగదు సీజ్
- సబ్ రిజిస్ట్రార్ ఇంట్లో సైతం కొనసాగుతున్న సోదాలు
- ఏసీబీ డీఎస్పీ జగదీశ్ చంద్ర

మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త: మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ తనిఖీలు జరిగాయి. ఈ తనిఖీల్లో రూ. 63,160 నగదు దొరకగా తనిఖీలు కొ న సాగుతున్నాయి. ఏసీబీ డీ ఎస్పీ జగదీశ్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం....మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్

# రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

మునగాల, నవంబర్ 14, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆకు పాముల శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సూర్యాపేట నుంచి కోదాడ వెళ్తున్న ద్విచక్ర వాహనం హైదరాబాదు నుంచి విజయ వాడ వెళుతున్న డీసీఎం ను వెనక నుంచి ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణి స్తున్న సిరాజ్ (27) సైదా (47) మృతి చెందడం జరిగింది. మృతులు కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మరబండ కు చెందినవారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.





## ప్రమాదాల నివారణపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

వాహనదారులకు ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారు. ప్రమాదాలు చోటు చేసుకుంటే ఏ విధంగా స్పందించాలి అనే విషయమై పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ప్రమాదాలు జరిగితే వెంటనే ఈ కమిటీలు స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు ప్రథమ చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. 65 నెంబర్ జాతీయ రహదారిపై ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అతివేగం ప్రమాదాలకు ఒక కారణం కాగా అజాగ్రత్త ప్రమాదాలకు దారితీస్తుంది. డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. పోలీస్ శాఖ అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నప్పటికీ పలువురు వాహనదారుల్లో మార్పులు రాకపోవడంతో సమస్య మొదటికి వస్తుంది. వాహనాలను తనిఖీ చేయడము ద్వారా ఎన్నో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నారు. ప్రైవేటు వాహనాలపై సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని పోలీసులు ఎప్పటికప్పుడు సూచిస్తున్నారు. అవసరమైతే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తున్నారు. అయినప్పటికీ వాహనదారుల్లో మార్పులు రాకపోవడం సమస్యగా మారింది. సూర్యాపేట జిల్లాలోని జాతీయ రహదారి 930 పై తిరుమలగిరి బిగ్గెరు వాగు నుంచి మామిడాల క్రాస్ రోడ్డు వరకు మూడు బ్లాక్ స్పాట్ ను గుర్తించారు. జాతీయ రహదారి 365 పై టేకుమట్ల నుంచి మోతే వరకు నాలుగు బ్లాక్ స్పాట్స్ గుర్తించారు. జాతీయ రహదారి 365 బి పై జనగామ క్రాస్ రోడ్డు నుండి తిరుమలగిరి వరకు ఏడు బ్లాక్ స్పాట్స్ గుర్తించారు. జాతీయ రహదారి 365 పై అరవపల్లి నుండి బిక్కుమళ్ల వరకు ఒకటి బ్లాక్ స్పాట్ గుర్తించారు. ఎన్ హెచ్ 1675 కోదాడ నుంచి చిల్లేపల్లి బ్రిడ్జి వరకు 5 బ్లాక్ స్పాట్స్ గుర్తించారు. జాతీయ రహదారి 65 పై టేకుమట్ల నుంచి రామారం రోడ్డు వరకు 23 బ్లాక్ స్పాట్స్ గుర్తించారు. గుర్తించిన 43 బ్లాక్ స్పాట్స్ వద్ద పోలీసులు అత్యంత జాగ్రత్తలను తీసుకుంటున్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రజలను, ప్రయాణికులను, వాహన యజమానులను చైతన్య పరుస్తున్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించేందుకు 43 రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క కమిటీలో 11మంది ఉంటారు. వీరంతా బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణ విషయమై అవగాహన కల్పిస్తారు. ఈ కమిటీలో స్థానిక పోలీస్ ఒకరు, రిటైర్డ్ టీచర్ ఒకరు, మహిళా ప్రతినిధులు ఇద్దరూ, వ్యాపారుల నుంచి ఇద్దరు, స్వచ్ఛంద సంస్థల నుంచి ఇద్దరు, యూత్ ఆర్గనైజేషన్ నుండి ఇద్దరు, రహదారుల సంస్థ ప్రతినిధుల నుంచి ఒకరు కమిటీలో ఉన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు కూడా చేస్తున్నారు. రహదారులపై తప్పుడు మార్గంలో వాహనాలను నడపవద్దని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. వాహనాలను క్రాస్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచిస్తున్నారు. మైనర్లకు వాహనా లను ఇవ్వవద్దు. వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు. హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలి. రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలపవద్దని అతివేగంగా వాహనాలను నడపవద్దని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఆయా శాఖల పరిధిలోని రహదారులపై ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వర్షాలకు రహదారులు దెబ్బ తినడంతో మరమ్మతులు జరిపించేందుకు చర్యలు చేపట్టారు. రహదారులపై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రయాణం ఇబ్బందిగా మారింది. కొన్నిచోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. దీంతో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బ్లాక్ స్పాట్లను గుర్తించి రేడియం స్టిక్కర్లు, స్టడ్స్ లైట్స్, బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే చోట సర్వీసు రోడ్ల వెంట సూచిక బోర్డులు, డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. మూల మలుపుల వద్ద కూడా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రాణాలు ఎంతో విలువైనవని, ప్రమాదాలలో కుటుంబ యజమానులు మృతి చెందితే ఆయా కుటుంబాల జీవనము ఇబ్బందిగా మారుతుంది. ఈ క్రమంలోనే ప్రమాదాల నివారణ విషయంలో పోలీస్ శాఖ ఫోకస్ పెట్టింది. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో పాటు జాతీయ రహదారుల అధికారులు సైతం ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలతో ప్రాణాలు గాలిలో కలిసిపోతుండడంతో కాపాడేలా పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది. రాత్రి సమయాల్లో, ఉదయం వేళల్లో పెట్రోలింగ్ కూడా నిర్వహిస్తున్నారు. ప్రాణం ఎంతో విలువైందని ప్రతి ఒక్కరు గుర్తించాలి. తమపై ఎంతోమంది ఆధారపడ్డారని గుర్తించి వాహనాలను జాగ్రత్తగా నడపాలి. అప్పుడే ప్రమాదాల బారిన పడకుండా క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకుంటారు. ప్రతి సంవత్సరం రోడ్డు భద్రత వారోత్సవాలను కూడా నిర్వహించి ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ వాహన దారులను, ప్రజలను అధికారులు చైతన్య పరుస్తున్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట డివిజన్ స్థాయి గ్రామీణ రోడ్డు సేఫ్టీ కమిటీలతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 43 రోడ్డు బ్లాక్ స్పాట్స్ కు సంబంధించి 43 రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. సూర్యాపేట సబ్ డివిజన్లో గుర్తించిన 18 బ్లాక్ స్పాట్స్ లో ఒక్కొక్క బ్లాక్ స్పాట్ కు ఒక్కో కమిటీ చొప్పున 18 గ్రామీణ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసినట్లు ప్రసన్నకుమార్ తెలిపారు. సూర్యాపేట పట్టణంలో తిరుమల గ్రాండ్ రెస్టారెంట్ వద్ద బాంకెట్ హాల్ నందు రోడ్డు భద్రత కమిటీలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీలు కృషి చేయాలన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణాలు కాపాడటానికి సిపిఆర్ ఎంతో విలువైనదని పేర్కొంటూ సిపిఆర్ ఎలా చేయాలో అవగాహన కల్పించారు. పలువురు డాక్టర్లు రోడ్డు భద్రత కమిటీ సభ్యులకు సిపిఆర్ పై వివరించారు. జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

## రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి..)

బలరాం పై ఇటీవల అందిన పిర్యాదుల మేరకు శుక్రవారం రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజుకు 500 ల చొప్పున చెల్లిస్తూ ఓ ప్రైవేట్ మహిళని నియమించి డాక్యుమెంట్ రైటర్ల ద్వారా అవినీతికి పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. తనిఖీల సమయంలో కార్యాలయంలో 12మంది డాక్యుమెంట్ రైటర్లు, 6 గురు సహాయక సిబ్బంది ఉండటాన్ని గుర్తించామన్నారు. నిబంధనల మేరకు ఇతరులు కార్యాలయం లోకి రాకూడదని అన్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే పౌరుల వైపు అమర్చిన ఒక్క సీసీ కెమెరా ఒక్కటే పని చేస్తుందని, ఉద్యోగ సిబ్బంది వైపు సీసీ కెమెరాలు ఆఫ్ చేసి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అదేవిదంగా రిజిస్ట్రేషన్ పూర్తయినప్పటికి 19 డాక్యుమెంట్ లు ఇంకా కార్యాలయం లోనే ఉన్నట్లు గుర్తించామన్నారు. సోదాలో భాగంగా ఒక బృందం హైదరాబాద్ లోని సబ్ రిజిస్ట్రార్ ఇంట్లో సైతం తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని, ప్రభుత్వ సేవలు అందించ డంలో ఉద్యోగ సిబ్బంది లంచాలు అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్ లేదా ఆన్లైన్ ఏసీబీ తెలంగాణ సైట్ లో పిర్యాదు చేయాలని కోరారు. ఆయన వెంట సిఐలు వెంకటరావు, కిషన్ లు ఉన్నారు.

## చదువే ధ్యేయంగా బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలి

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, చిన్న వయసులోనే క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలన్నారు. రోజుకు నిర్దిష్ట సమయం చదువుకు కేటాయించాలని,సోషల్ మీడియా మొబైల్ ఫోన్ ఇన్స్టాగ్రామ్ ల వినియోగాన్ని పరిమితం చేయాలని, పుస్తక పఠనం ద్వారా నైపుణ్యాభివృద్ధి ఉన్నత లక్ష్యాలు నిర్ణయించి వాటిని సాధించే దిశగా ప్రతిరోజు కృషి చేయాలన్నారు. ఆడపిల్లలు మగ పిల్లల కంటే తక్కువ కాదని, భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని అన్నారు. చదువుకుంటే డాక్టర్లు, కలెక్టర్లుగా,




తయారు కావచ్చని, మనసులో ఏది బలంగా అనుకుంటే ఆ విధంగా తయారవ్వవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి , కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి. సి డబ్ల్యూసి చైర్మన్ చింత కృష్ణ , చైల్డ్ వెల్ఫేర్ సంస్థ నాగ సేన రెడ్డి , డి సి పి ఓ గణేష్, సరిత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెను సంక్షోభంలో పట్టుగొమ్మలు

(మొదటి పేజీ తరువాయి..)

దీపాలకు మరమ్మతులు చేపట్టే నిధులను సైతం విత్ డ్రా చేసుకోలేని దుస్థితి నెలకొనడంతో పల్లెల్లో ప్రత్యేక అధికారులుగా నియమించబడ్డ అధికారులు గ్రామాల , మున్సిపాలిటీల వైపు కన్నెత్తి చూడడానికి సాహసం చేయలేకపోతున్నారన్న విమర్శలు సైతం లేకపోలేదు. పరిశుభ్రత పనులు, తాగునీటి మరమ్మతులు, వీధి దీపానిర్వహణ తో పాటు ఏ పని చేసినా ముందుగా అనుమతి కోరాల్సిదుస్థితి ఏర్పడింది. దీనికి అంతటికి ప్రధాన కారణం స్థానిక సంస్థల నిర్వహణలో భాగంగా కొనసాగించే ఖాతాల నిర్వహణ తాళాలు రాష్ట్రస్థాయిలోని ఆర్థిక శాఖ అధిపతుల వద్ద ఉండడంతో నిధులు ఉండి వివిధ అభివృద్ధి పనులు చేపట్టి ఎంబి రికార్డులు చేసిన సదరు నగదులను విత్ డ్రా చేసుకోవడానికి ఆన్ లైన్ చేసిన నయా పైసా విత్ డ్రా చేసుకోవాలని దుస్థితి నెలకొన్నది.

**స్థానిక సంస్థల నిర్వాణ పూర్తిగా అధికారుల పాలనలోనే..**

సుమారుగా 20 నెలలుగా స్థానిక సంస్థల నిర్వహణ మొత్తం ప్రత్యేక అధికారుల చేతుల్లోనే కొనసాగుతుంది. నిధుల లేమితో నిర్వహణ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారి పరిపాలన వ్యవస్థ గాడి తప్పినట్లు పల్లెల్లో కనిపిస్తుంది. చివరకు స్థానిక సంస్థల నిర్వహణ శాఖ సిబ్బంది వివిధ రకాల పన్నుల కింద వసూలు చేసిన డబ్బులను వాటి జనరల్ ఫండ్ ఖాతాల్లో జమ చేసిన తిరిగి ఒక వివిధ అభివృద్ధి పనులకు విత్ డ్రా చేసుకోలేని పరిస్థితి నెలకొనడంతో పరిపాలన నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ప్రత్యేక అధికారులు సైతం ఏమి చేయలేని నిస్సాయకస్థితిలోకొట్టుమిట్టాడుతున్నారు. 2024 ఫిబ్రవరి 2 నుంచి గ్రామపంచాయతీల్లో, జులై 5 నుంచి మండల పరిషత్ జిల్లా పరిషత్ లో పరిపాలన వ్యవస్థ ప్రత్యేక అధికారుల చేతుల్లోకి వెళ్ళింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 73 మండలాల పరిధిలో 766 ఎంపిటిసి స్థానాలకు, 73 జడ్పిటి స్థానాలకు,15 ,586 గ్రామపంచాయతీ వార్డులకు, 1782 గ్రామపంచా యతీలకు, 19 మున్సిపాలిటీలకు, 416 మున్సిపల్ కౌన్సిలర్ స్థానాల కు ఎన్నికల నిర్వహించాల్సి ఉంది. ఇవన్నీ ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి.గ్రామీణ స్థానిక సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో అలగారిపోతున్నాయి. పల్లెలకు అభివృద్ధి హామీలు ఒక వైపు ఉండగా, మరొక వైపు పంచాయతీల ఖాతాల్లో నిధులు ఉండి కూడా డ్రా చేసుకోలేని పరిస్థితి రోజురోజుకు భారమవుతోంది. ప్రత్యేక అధికారుల వ్యవస్థలో పంచాయతీ పరిపాలన కొట్టుమిట్టాడుతూ నిధులు ఉన్నా పనులు లేవు, సమస్యలు ఉన్నా పరిష్కారాలే లేవన్న వాస్తవం బయటపడుతోంది.

**నిధులు ఖాతాల్లో ఉన్నాతాళం వేసినట్టే ..**

కొన్ని మున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీల ఖాతాల్లో 15వ ఫైనాన్స్ నిధులు, స్టేట్ ఫైనాన్స్ గ్రాంట్లు, జనరల్ ఫండ్ నిధులు నిల్వగా ఉన్నా, ఒక్క పైసా కూడా డ్రా చేసుకునే స్వేచ్ఛ ప్రత్యేక అధికారులకు లేదు.ఆర్థికశాఖ అనుమతి లేకుండా రూ.100 కూడా విత్డ్రా చేయరాదనే నిబంధన పల్లె అభివృద్ధి వేగాన్ని స్తంభింపజేసింది.ప్రత్యేక అధికారుల పాలనలో అస్తవ్యస్తమైన నిర్వహణ...గత ఏడాది ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీల్లో ఎన్నికైన సర్పంచులు లేకుండా ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టారు. కాని అధికారులకు ఫీల్డ్ పరిజ్ఞానం తక్కువ,నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ లేదు,నిధుల వినియోగంపై కఠిన పరిమితులు,పర్యవేక్షణలో లోపాలు,వంటి కారణాల వల్ల పంచాయతీ పరిపాలన పూర్తిగా నెమ్మదించింది.రోజూ జనాలు సమస్యలు చెబుతుంటారు.. మేము వినక తప్పదు. చేయడానికి నిధులు కదలడం లేదని ఒక ప్రత్యేక అధికారి తెలిపారు.

**పల్లెల్లో పేరుకుపోతున్న మౌలిక సమస్యలు...**

నిధుల కొరత, అనుమతుల జాప్యం కారణంగా గ్రామాల్లో అనేక సమస్యలు నెలలుగా పరిష్కారం కాని విధంగా ఉన్నాయి. చెత్త సేకరణ నిలిచిపోవడం,వీధిదీపాలకు బల్బులు లేక చీకటిలో గ్రామాలు ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది. శుద్ధి నీటి సరఫరాలో అంతరాయం, డ్రైనేజీ శుభ్రత లేక దుర్వాసన,యంత్రాలు, వాహనాలకు డీజిల్ బిల్లుల చెల్లింపులు నిలిచిపోవడం వంటి సమస్యలు అటు పంచాయితీ కార్యదర్శులను ,ఇటుప్రత్యేక అధికారులను నిత్యం వేటాడుతూనే ఉన్నాయి.ప్రభుత్వం జిల్లాలకు, పంచాయతీలకు నిధులు కేటాయిస్తుందని చెప్పినా, ప్రాక్టికల్గా అవి ఉపయోగంలోకి రావడం లేదు. ఖాతాలో ఉన్న మొత్తానికి ఆర్థిక శాఖ ఆన్లైన్ అనుమతి లేకపోతే బిల్లు కూడా పాస్ అవదు. దీంతోచిన్న చిన్న పనులు కూడా నెలలతరబడిఆగిపోతున్నాయి. అత్యవసర పనుల కోసం పంచాయతీ కార్యదర్శులు చేసిన అప్పులు తిరిగి రాలేకపోతున్నాయి.ప్రభుత్వం అనుమతులను సరళీకృతం చేయడం, పంచాయతీలకు మళ్లీ స్వతంత్ర ఆర్థిక అధికారం ఇవ్వడం, ప్రత్యేక అధికారుల స్థానంలో ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులను తిరిగి వ్యవస్థలోకి తేవడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు. గ్రామాభివృద్ధి వ్యవస్థ ఆగిపోతే పల్లెల అభివృద్ధి కేవలం గణాంకాల్లోనే మిగిలిపోతుంది. పల్లెలలో పెను సంక్షోభం రోజురోజుకు పెరుగుతోంది. నిధుల తాళాలు విప్పేవరకు గ్రామాలు చీకట్లోనే ఉన్నట్టే.

## ఉప ఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

చిట్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు. బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, ఇబ్రహీం, బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, కోనేటి ఎల్లయ్య, పోషబైన నరసింహ, రెముదాల మధు తదితరులు ఉన్నారు.

## డిండి లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

డిండి, నవంబర్ 14, ప్రభాతవార్త,



తెలంగాణలోని ఏకైక అసెంబ్లీ సెగ్మెంట్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆకాండ విజయాన్ని పురస్కరించుకొని డిండి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దెల శ్రీనివాస్, నూకం వెంకటేష్, పోలం లక్ష్మణ్, బాధమోని శ్రీనివాస్ గౌడ్, వావిల్ల సలయ్య, సైదేష్, అవుట మల్లేష్, మహమ్మద్ ఖయ్యూమ్, యం.ఏ.ఖలీం, షేక్ ఉమ్మర్, మహమద్ కరీం, పోషలు, కృష్ణ, నరేష్, నల్లగంతుల శివ, ఒగ్గు అనిల్, కొండల్, సోహెబ్, ఇద్దయ్య, సాలయ్య పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు చతుర్ద ఏకాదశి మహా యజ్ఞం

కట్టంగూర్, నవంబర్ 14 ప్రభాతవార్త,



స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో సంకల్పించిన తృతీయ వార్షిక ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఈనెల 15 శనివారం ఉత్పన్న ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చతుర్ద ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమాన్ని ఉదయం ఎనిమిదిన్నర గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ తెలిపారు. కార్తీక మాసంలో వచ్చే ఏకాదశి పర్వదినం అత్యంత విశిష్టమైనదని అందువల్ల యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివకేశవుల అనుగ్రహం పొందాలని అన్నారు. యాగక్రతువులో కూర్చునేందుకు ఆసక్తిగల భక్తులు తనను సంప్రదించాలని కోరారు.

## బిజెపి తోనే దేశ అభివృద్ధి సాధ్యం

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ

**భువనగిరి రూరల్ నంబర్ 14 ప్రభాతవార్త :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం బిజెపి పట్టణ శాఖ ఉపాధ్యక్షులు యాట వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలు అభివృద్ధి పరంగా ముందుకు వెళ్లడాన్ని బీహార్ ప్రజలు గుర్తించి నరేంద్ర మోడీ సారథ్యంలోనే బీహార్ అభివృద్ధి చెందుతుందని బీహార్ ప్రజలు గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జనగాం నరసింహ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, ఏనుగు సతీష్ రెడ్డి, కొలిచెలిమా మల్లికార్జున్, తంగళ్ళపల్లి గిరిధర చారి, కట్టమోజు ఉషా కిరణ్, నాగరాజు, వస నర్సింగ్, ఎదగాని సంతోష్, శివలింగం, రత్నపురం ప్రవీణ్, కొత్త మహేష్, కానుకుర్తి నవీన్, శివశంకర్, రాజు, నాగు వినోద్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్‌ను మరింత బలోపేతం చేయాలి

యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

భువనగిరి పట్టణంలోని బ్రాహ్మణవాడలో ఉన్న శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ యాదాద్రిభువనగిరి జిల్లా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడేపల్లి మోహన్‌రావు హాజరై కార్య కర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు పొత్నక్ రాఘవేందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో విశ్వహిందూ పరిషత్ సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రతి దేవాలయం ఆధారంగా సత్సంగాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హిందూ



సమాజం వేల సంవత్సరాలుగా ఎన్నో దాడులను ఎదుర్కొన్నదని, దైవశక్తి మనకు అండగా ఉందని పేర్కొన్నారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని, బజరంగ్‌దళ్ చేపడుతున్న నషా ముక్త్ భారత్ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ యాదాద్రి జిల్లాకు ఈకింది నియామకాలు చేపట్టారు. జిల్లా కార్యదర్శిగా గీన ఆనంద్, సహ కార్యదర్శిగాభువనగిరి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగాసుక్కల శ్రీశైలం యాదవ్, పద్మ, బజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ గా బింగి భరత్, జిల్లా సహ గోరక్ష ప్రముఖ్ గాకూర వెంకటేష్ ,విహెచ్పి యాదాద్రి ప్రఖండ కార్యదర్శిగాదూశెట్టి పవన్, బజరంగ్‌దళ్ భువనగిరి నగర సంయోజక్ గా జడల అక్షయ్ ల ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృశక్తి తెలంగాణ రాష్ట్ర సహ సంయోజక సిద్ది శ్రీవాణి, విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి, సహకారదర్శి గరిశ శేఖర్, బురుగు సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనంతరెడ్డి, సత్సంగ్ ప్రముఖ్ పెరగాని శ్రీనివాస్, అర్చకపురోహిత ప్రముఖ్ ఆకుల అనిల్, సంపర్క ప్రముఖ్ దొమ్మాటి ప్రసాద్, విహెచ్పి భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్, మాతృశక్తి జిల్లా సంయోజక బొక్క అరుణ, జ్యోతి, వైజయంతి, బజరంగ్‌దళ్ జిల్లా కో-కన్వీనర్ గోగు రవి, గోరక్ష ప్రముఖ్ నమిలి నవీన్, విహెచ్పి భువనగిరి మండల కార్యదర్శి రెడ్డబోయిన బాలరాజు, ప్రఖండ పూర్తి సమయ కార్యకర్త పూస శ్రీనివాస్, పొత్నక్ హేతిష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

గ్రూప్స్ కి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు




**భువనగిరి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త :** 58వ జాతీయ వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి ఆధ్వర్యంలో జవహర్లాల్ నెహ్రూ, తెలంగాణ తల్లి చిత్రపటానికి. పూలమాల వేసి వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు గ్రూప్స్ కి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు . గ్రంథాలయానికి రావాల్సిన సెస్ బకాయిలు చెల్లించుటకు జిల్లాలోని మున్సిపాలిటీలకు, గ్రామపంచాయతీలకు తగిన ఆదేశములు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శిలో సుధీర్, పోలిశెట్టి అనిల్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాటూరి బాలేశ్వర రావు, జంపాల అంజయ్య, కరిపే నరసింహారావు, అక్కినేనిపల్లి నరసింహారావు, పి శంకర్ రెడ్డి, బట్టు రామచంద్రయ్య, సల్లావుద్దీన్, కైరం కొండ వెంకటేష్, వడిచెర్ల కృష్ణ యాదవ్, ఎండి మజార్, చల్ల గురుగుల రఘుబాబు, గుర్రాల శ్రీనివాసరావు, గ్రంథాలయ ఉద్యోగులు, భగయత్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## వ్యభిచారగృహం పై దాడి

నలుగురు విటుల అరెస్ట్

**మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త** పట్టణం లోని రెడ్డికాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారం మేరకు శుక్రవారం వన్ టౌన్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో ముగ్గురు మహిళలు, ఒక విటుడు పట్టుబడగా వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, 1000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విటులతో పాటు వ్యభిచార గృహం నిర్వహిస్తున్న ఫాతిమా, సంధ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సైదిరెడ్డి తెలిపారు.

## బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాయల నర్సింహ్మ ఇటీవల మృతి చెందగా ఆగ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ తరఫున బాధిత కుటుంబానికి రూ. 10వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్య క్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మోకిడి నర్సింహ్మ, నాయకులు కోమటిరెడ్డి ప్రతాపరెడ్డి, అరూరి స్వామి, జుంజు రాజు, రాచమల్ల మహేష్, సింది అంజనేయులు, మోకిడి వినయ్ కుమార్, సప్పిడి లక్ష్మారెడ్డి, పెరిక నర్సింహ, తాటిపల్లి నాగరాజు, షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడులో వాస్విక్ ఫౌండేషన్ వార్షికోత్సవం

బాలల దినోత్సవ వేడుకలు



**చిట్యాల రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :** సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వాస్విక్ ఫౌండేషన్ ఆరో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఫౌండేషన్ సభ్యులు అరూరి శివ, అరూరి నర్సింహ, వలిగొండ మధు, అరూరి శ్రీశైలం, భూషణ్, శ్రీనివాస్, రాజ్ కుమార్ లు విద్యార్థులతో కలిసి కేకు కోసి, మిఠాయిలు పంచి పెట్టారు. విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అరూరి రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**భువనగిరి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త :** భువనగిరి పట్టణ కేంద్రంలోని జీనియస్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను పురస్క రించుకొని స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ మొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాన్ని అభినందిస్తూ విద్యార్థులందరికీ బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ఏవో జి.రవి, పిఈటిలు కే శ్రీకాంత్ కృష్ణ, రమేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో ఇరువురు మృతి

*మునగాల, నవంబర్ 14, ప్రభాతవార్త ;*





రోడ్డు ప్రమాదం లో ఇరువురు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆకు పాముల శివారులో చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సూర్యాపేట నుంచి కోదాడ వెళ్తున్న ద్విచక్ర వాహనం హైదరాబాదు నుంచి విజయవాడ వెళుతున్న డీసీఎం ను వెనక నుంచి ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సిరాజ్ ( 27) సైదా (47) మృతి చెందడం జరిగింది. మృతులు కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మరబండ కు చెందినవారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు

## చిలుకూరులో బిజెపి శ్రేణుల సంబరాలు

*చిలుకూరు, నవంబర్ 14, ప్రభాతవా*

బీహార్ లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడం పట్ల చిలుకూరు మండలంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం హర్షం వ్యక్తం చేస్తూ చిలుకూరు బస్టాండ్ సెంటర్లో సంబరాలు జరుపుకున్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కోదాడ హుజూర్నగర్ రహదారిపై బాణాసంచాలు కాల్చుతూ స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ విజయం భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లో బిజెపికి మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొండ శ్రీను, ఉపాధ్యక్షులు వనాపురం సతీష్, దళిత మోర్చా నాయకులు మీసాల మార్కండేయ, బిజెపి నాయకులు మహేష్ యాదవ్, బుడిగం సురేష్, మొక్క ఎల్లయ్య, బుడిగం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెంజ్ స్కూల్ లో విచారించిన అధికారులు

*మేళ్లచెరువు నవంబర్ 14 ప్రభాతవా*

స్థానిక ఆరంజ్ స్కూల్లో ఇటీవల కామెర్ల వ్యాధితో మృతి చెందిన సుజిత్ రెడ్డి సంఘటనలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అకస్మాత్తుగా జిల్లా అధికారులు వచ్చి పాఠశాలలో మరియు విద్యార్థి సుజిత్ రెడ్డి కుటుంబ సభ్యులను సంఘటన గురించి విచారించి వెంటనే వెళ్లిపోయారు డిఎంహెచ్వో జగదీష్ డీఈవో అశోక్ డిపిఓ యాదగిరి అధికారులు విచారణ కార్యక్రమాన్ని నిర్వహించారు

## బాల బాలికలకు పోక్సో చట్టం రక్షణ

*హుజూర్నగర్ టౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త*



:సమాజంలో బాల బాలికల పై జరుగుతున్న అకృత్యా లు దౌర్జన్యాలకు రక్షణ కవచం ఫోక్సో చట్టమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ ఎస్ పి క్యాంప్ ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం గా ప్రతి పౌరుడికి కొన్ని హక్కులు వాటితో పాటుగా కొన్ని పరిమితులను నిర్దేశించడం జరిగిందని ఎదుటి వ్యక్తి హక్కును కాల రాసినా అందుకు ప్రయత్నించినా చట్ట ప్రకారం శిక్షార్హమ న్నారు. మైనర్ బాల బాలికల చేత వెట్టి చాకిరి చేయించడం పనులలో పెట్టుకోవడం వెట్టిచాకిరి చేయించడం, వారిని అక్రమంగా వేరే ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలు చట్ట ప్రకారం తీవ్రమైన నేరం అన్నారు. బాల బాలికలకు నిర్బంధ ఉచిత విద్య, వైద్యం, నివాస సదుపాయం కల్పించే ఏర్పాట్లు రాజ్యాంగం ద్వారా సంక్రమించాయ న్నారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయ శాఖ ప్రభుత్వం రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి లోబడి ఉన్నాయా లేవా అని చూసి చెల్లుబాటును నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. ఫోక్సో చట్టం ప్రకారం నేరానికి పాల్పడిన నేరస్తు లకు కఠినాతి కఠిన మైన శిక్షలు విధించబడతాయ న్నారు. కొందరు మోసగాళ్లు దుండగులు అమాయకు మైనర్ బాల బాలికల చేత మాదకద్రవ్యాల రవాణా చేయిస్తున్నారని తద్వారా వారి బంగారు భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాల తీవ్రత కూడా అధికంగా పెరిగిందని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అలాగే సాంకేతికతను ప్రతిభా పాటవాలను పెంపొందించుకోవడానికి ఉపయోగించుకోవాలి తప్ప జీవితాన్ని సర్వ నాశనం చేసే చెడు అలవాట్లకు ఉపయోగించవద్దన్నారు. . విద్యార్థినీ విద్యార్థులు తన జీవిత భవితవాన్ని నిర్దే శించుకుని ఆ లక్ష్యసా ధన కొరకు బాగా శ్రమించి కష్టపడి భవిష్య త్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు భూక్య నాగేశ్వరరావు, షేక్ సైదా హుస్సేన్ ఏఎస్ఐ బలరామిరెడ్డి తదితరులు విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ మొహమ్మద్ జానీ, వెంకటయ్య, కేవీ సత్యనారాయణ, వెంకటే శ్వరరావు, జయమ్మ, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



*కోదాడ, నవంబర్ 14, ప్రభాతవార్త :*

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం పట్టణంలో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి తరలివచ్చి బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పలువురుమాట్లాడుతూ జూబ్లీహిల్స్ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలాన్నిచ్చిందని, ప్రజలు కాంగ్రెస్ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమన్నారు. ఈ విజయం భవిష్యత్తులో జరగబోయే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంపాటి శ్రీను, పిడతల శ్రీను, ఖాజా గౌడ్, గంధం పాండు, భూక్య టింకు బాబు, ముస్తఫా, రాంబాబు, సంజీవ్, జానీ, ప్రవీణ్, కత్తి సైదులు, కారుమంచి శ్రీను, గంధం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

*నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కాగిత రామచంద్రాపురంలో శతాధిక వృద్ధురాలు షేక్ పుతిలి బేగం(112) శుక్రవారం వృద్ధాప్యంతో బాధపడుతూ మృతి చెందింది. మృతురాలికి ఓ కుమార్తె ఉండగా ఆమెకు నలుగురు మనమళ్లు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అదేవిధంగా మృతురాలికి నాలుగు తరాలకు చెందిన మనవాళ్లు, మనవరాళ్లు, ముని మనవాళ్లు 80 మంది ఉన్నారు. ఆమె మృతి పట్ల గ్రామానికి చెందిన పలు పార్టీ నాయకులు సంతాపం తెలిపి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



*చిలుకూరు, నవంబర్ 14,ప్రభాతవార్త.*

మండలంలోని బేతవోలు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి మాగి గురవయ్య బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఉపాధ్యాయులు చందా శ్రీనివాస రావు, కోటేశ్వరరావు, వీరబాబు, చైత్ర,వెంకన్న, వాలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బాలల దినోత్సవ వేడుకలు



*చిలుకూరు, నవంబర్ 14, ప్రభాతవా*

భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలను వివిధ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. బేతవోలు, సీతారామపురం, నారాయణపురం, ఆచార్యుల గూడెం గ్రామాలలోని పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని నవభారత్ స్కూలు లో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీడీవో ముక్క పా టీ నరసింహారావు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నవభారత్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బెల్లంకొండ శ్రీను, ఉపాధ్యాయులు పూల వాసు తదితరులు పాల్గొన్నారు.




## ఆకట్టుకున్న బాలల దినోత్సవం వేడుకలు

*నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త:*



నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు పలు దేశ నాయకులు స్వాతంత్ర సమరయోధులు కవులు రచయితలు మిలటరీ డాక్టర్ పోలీస్ భరతమాత రాణి రుద్రమదేవి భగత్ సింగ్ గాంధీ నెహ్రూ అంబేద్కర్ అల్లూరి సీతారామరాజు వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో చిన్నారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. వేషధారణలో వచ్చిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, కరస్పాండెంట్ మహేష్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా స్థానిక ఐదవ అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బహుజన సామాజిక న్యాయ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గుండు విజయ రామారావు మరావు మాట్లాడారు. రామాపురం ప్రాథమిక పాఠశాలలో కూడా బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు సిరాజ్ రాంబాబు లక్ష్మి మల్లికా రజియా త్రివేణి నాగమణి స్వప్న జ్యోతి విజయ సాజిదా వీర కుమారి ,శైలజ , ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయుడు వేనేపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ

*నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త:*



నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం స్పిక్ ఎరువుల కంపెనీ వారు పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఎన్ సునీల్ కుమార్, ఎండి అఫ్రిది స్థానిక యాదగిరి లక్ష్మీ నరసింహా స్వామి ఫెర్టిలైజర్స్ నిర్వాకుడు రేపాల పురుషోత్తం, రేపాల యాదగిరి, ముస్తఫా, పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీలరు, కంపెనీ ప్రతినిధులను పాఠశాల తరఫున అభినందనలు తెలిపారు.

## కంప్యూటర్ బహుకరణ

*నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త:*



స్థానిక శ్రీ కొల్లు పాపాయి చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2004 2005 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలకు 35 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్ ను బహుకరించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. పూర్వ విద్యార్థు లు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*నడిగూడెం, నవంబర్ 14, ప్రభాతవార్త*

:మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల2 లో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. ఎంఈఓ గా వసంత, ప్రధానోపాధ్యాయుడుగా షేక్ సైదా హుస్సేన్, పలు పోస్టులకు విద్యార్థులు చక్కగా వ్యవహరించారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ ప్రతిభను చాటుకున్నారు. గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయుడు బుర్రి శ్రీనివాసరావు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. సుజాత, వి. జ్యోతి, వై. వెంకన్న, సిఆర్పి గోవర్ధన్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నాగలక్ష్మి, అంగన్వాడి టీచర్ శైలజ, గుండ్లపల్లి బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్య అనే ఆయుధంతో ఏదైనా సాధించవచ్చు

*. త్రిపురారం, నవంబర్ 14. ప్రభాతవార్త:.*

సమాజ అభివృద్ధిలో బాలికల విద్య కీలకమని విద్య అనే ఆయుధంతో ఏదైనా సాధించవచ్చని సమగ్ర శిశు అభివృద్ధి పథకం ( ఐసిడిఎస్ ) సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి అన్నారు. బాలల దినోత్సవ సందర్భంగా శుక్రవారం కంప సాగర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఐ సి డి ఎస్ దామర చర్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన "భేటీ బచావో బేటి పడావో" కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు చదువును ఆయుధంగా మార్చుకొని మంచి భవిష్యత్తు కొరకు ఉన్నత స్థాయిలో ఉండే విధంగా క్రమశిక్షణ, పట్టుదలతో ప్రణాళిక



బద్ధంగా కృషి చేయాలన్నారు. ఆడపిల్లలను చదువులో విషయంలో తల్లిదండ్రులు ప్రోత్సహించి ఆడపిల్లల చదువు, సంరక్షణ, ప్రాముఖ్యత తదితర అంశములపై అవగాహన కల్పించారు. యుక్త వయసులో పిల్లలు సానుకూల దృక్పథాన్ని అలవర్చుకొని జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి అమలు కొరకు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా ఉండాలన్నారు. నేడు బాలికలు అన్ని రంగాల్లో ముందున్నారని ఆడపిల్ల చదువు కుటుంబం మొత్తానికి వెలుగని దానితో సామాజిక వికాసానికి దోహదపడవచ్చు న్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకటమ్మ, విజయలక్ష్మి ప్రత్యేక అధికారి విజయలక్ష్మి ఉపాధ్యాయునిలు, అంగన్వాడీ టీచర్లు తదితరులున్నార

## కార్మికులకు వారాంతపు పండగ సెలవులు ఇవ్వాలి

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 14:*



మున్సిపల్ కార్మికులకు వారాంతపు మరియు పండగ సెలవులు ఇవ్వాలని మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియాలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో అనునిత్యం క్లీన్ అండ్ గ్రీన్ గా చేస్తూ సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలన్నారు. గతంలో భార్గవ్ ఏజెన్సీ ద్వారా ఆగిపోయిన పిఎఫ్ సమస్యని తక్షణమే పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కార్మికులకు అందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల బారిన పడినప్పుడు కార్మికులు ఈఎస్ఐ సౌకర్యాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కార్మికులకు సూచించారు. మూడు సంవత్సరాలు సర్వీస్ ఉన్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నేపాక శ్రీను, వెంకటయ్య, శంకర్, రజిత, కాశమ్మ, సైదమ్మ, రమణ, నరసమ్మ, చందు, ఈదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 14:*

ధాన్యం కొనుగోలు కేందాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తపల్లి అధ్యక్షులు రిక్కల మధుసూదన్ రెడ్డి అన్నారు. సంగం ఆధ్వర్యంలో అనుముల మండలం ఇబ్రహీంపేట, రామడుగు, అనుముల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ రైతులు తక్కువ రేట్ ధరకు ధాన్యాన్ని విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో పోసి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ, సెక్రెటరీ రావుల సత్యం, డైరెక్టర్లు ఉడుతూరి నరసింహారెడ్డి, నల్లబోతు వెంకటయ్య, చాపల సైదులు, ఏఈఓ కళ్యాణ్, నాగయ్య, సంఘం సిబ్బంది సీనయ్య, దయాకర్, శంకర్, జానకి రాములు, కోటిరెడ్డి తదితరు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 14:*



చల్మారెడ్డిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ 136 వ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ ముడుసు ప్రకాశ్ బహుమతులను అందజేశారు. బాలలంటే నెహ్రూ గారికి ఎంతో ఇష్టం అని గులాబీ పూలు అన్నా నెహ్రూ గారికి చాలా ఇష్టం అని, నెహ్రూ గొప్ప దార్శనికుడు అని అన్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల లక్ష్మీ, ఉపాధ్యాయులు కుంచం హరివర్ధన్, సి ఆర్ పి పగిడిమర్రి శ్రీనివాస్, అంగన్ వాడీ టీచర్ జానపాటి శ్రీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భారత బావి పౌరులు

*పెద్దవూర నవంబర్ 14 ప్రభాత వాం*



నేటి బాలలే రేపటి భారత బావి పౌరులని ఎంఈఓ తరి రాము అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర యందు బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన, ఆత్మవిశ్వాసం, పట్టుదల కలిగి లక్ష్యాన్ని సాధించుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి విద్యను ఆభ్యసించినప్పుడే మంచి ప్రయోజకులు అవుతారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్ శ్రీదేవి, ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, హాస్టల్ వార్డెన్స్ అహల్య, కోటేశ్వర్ హాజరయ్యారు. అనంతరం విద్యార్థులచే వివిధ రకాల నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు పిరమిడ్స్ తదితర అంశాలను విద్యార్థులు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, సబ్జెక్టు హెచ్చోడీస్ అలివేలు, రాములు, శంకర్, రూప, జానమ్మ, చంద్రమణి, శ్రీనివాసరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శివరాం, భాస్కర్, మేరమ్మ, లలిత ఇందుమని తదితరులు పాల్గొన్నారు.

## బాలలు క్రమశిక్షణతోనే లక్ష్యాన్ని సాధించవచ్చు



*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 14:*

బాలలు క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాన్ని సాధించవచ్చని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాఠశాల విద్యార్థులకు ఆటలు పోటీలు, క్విజ్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ప్రతి విద్యార్థి లక్షణాలు ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం కృషి చేయాలని సూచించారు. అంతకుముందు పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వచించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహాచారి, రవీంద్ర చారి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సంధ్య, ఉమారెడ్డి, వినోద, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గేద మృతి

*నిడమనూరు ప్రభాతవార్త నవంబర్14*

మారుపాక గ్రామం లో విద్యుత్ ఘాతానికి గేద మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. యజమాని బెజవాడ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం గేదెను మేతకు తోలుకు పోగా భీమిరెడ్డి బాయ్ వద్ద వైర్ తెగిపడిన మేతకు వెళ్లిన గేదె విద్యుత్ ఖాతానికి అక్కడికక్కడే వైరుకు తాకి మృతి చెందడం జరిగింది. గేదె సుమారు లక్ష రూపాయల విలువ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని విద్యుత్ అధికారులు తమ గేదెక్కడ నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని గేదె యజమాని విలపించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నాగార్జున సాగర్ వార్త

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.



*త్రిపురారం,నవంబర్ 14. ప్రభాతవార్త:*

భారత ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లా ల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పల్ అంశాలపై చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ మలికంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో 8000 రూపాయల విలువ గల పెన్సిల్ స్కేలుతో కూడిన కిట్ లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బావి భారత నిర్మాతలై న విద్యార్థులు విద్యార్థి దశలోని తమ జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ పట్టుదల కృషితో తమ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. విద్యుతునే సమాజంలో గుర్తింపు ఉంటుందని విద్య అనే ఆయుధంతో ఏదైనా సాధించవచ్చున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు అభినందనీయం

*త్రిపురారం,నవంబర్ 14. ప్రభాతవార్త:.*



ప్రభుత్వ పాఠశాలలో విద్య నభ్య సించే విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ తెలిపారు. చెన్నాయి పాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలునాయక్, సహ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ప్రజా సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, మాలోతు దశరథ నాయక్ తదితరులున్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు.

*త్రిపురారం, నవంబర్ 14. ప్రభాతవార్త:.*



విద్యార్థులు విద్యార్థి దశలోనే సామాజిక బాధ్యతతో సామాజిక స్పృహ కలిగిన పలు అంశాలను తెలుసుకొని మత్తు పదార్థాల వినియోగం చెడు వ్యసనా లకు బానిసలు కావద్దని ప్రముఖ సామాజికవేత్త గోడవర్తి జానకిరామ్ చౌదరి అన్నారు. బాలల దినోత్సవ సందర్భంగా శుక్రవారం విద్యార్థుల్లో మార్పు కొరకు మిర్యాలగూడ త్రిపురారం వరకు చేపట్టిన పాదయాత్ర ముగింపు అనంతరం స్థానికంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారు భవిష్యత్ భావితరాల నిర్మాతలని వారు సంఘంలో విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు తదితర వినియోగం వల్ల జరిగే నష్టాలను తెలుసుకొని వాటి నియంత్రణకు కృషి చేయాలన్నారు. మానసిక వికాసాన్ని పెంపొందించే క్రీడలు, వ్యాయామం,నడక తదితరములు అలవర్చుకొని చదువుతోపాటు సామాజిక చైతన్యానికి దోహదపడే పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించి తల్లిదండ్రులను పెద్దలను గౌరవించి ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలు రాయాలన్నారు. ఆయన వెంట బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, ఉపాధ్యాయులు దానవత్ సైదా నాయక్, మక్లా నాయక్ తదితరులున్నారు.

# కావేరి జీవిత పోరాటం - అంతంపేట నుంచి వెలువడుతున్న ఆశాకిరణం

**చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన కావేరి**
**అండగా అమ్మమ్మ సంరక్షణే బలం**
**పేదరికంతో పోరాడుతూ చదువులో ముందుకు**
**నవయుగ కాలేజీలో పారామెడికల్ చదువుకష్టాలను జయించాలని దృఢ సంకల్పం**
**విద్యే ఆయుధమని నమ్మిన కావేరి**
**సమాజం నుండి సహాయం కోరుతున్న కుటుంబం**
**తల్లిదండ్రుల లేని లోటును భర్తీ చేస్తూ మనఃస్థైర్యంతో ముందుకు సాగుతున్న విద్యార్థిని**

**అంతంపేట గ్రామం నుంచి వెలుగులోకి ఒక పోరాట కథ**
**కావేరి చదువు కోసం గ్రామస్తుల సహాయం వినతి**

*గట్టుప్పల్ ప్రభాత వార్త 14*

గట్టుప్పల్ మండలం, అంతంపేట గ్రామానికి చెందిన అనిమల్ల కావేరి చిన్న వయసులోనే తీవ్రమైన జీవిత పరీక్షలను ఎదుర్కొంది. ప్రస్తుతం నల్లగొండలోని నవయుగ పారామెడికల్ కాలేజీలో పారామెడికల్ 2nd ఇయర్ చదువుచున్న కావేరి చదువుపై అపారమైన అభిరుచితో ముందుకు సాగుతోంది. కావేరి తల్లిదండ్రులు యాదయ్య, లక్ష్మమ్మ చిన్న వయసులోనే మరణించడంతో ఆమె జీవితంలో చీకట్లు కమ్ముకున్నాయి. తల్లిదండ్రుల ఆదరణ కోల్పోయిన ఆమెను లోయపల్లి గ్రామానికి చెందిన అమ్మమ్మ నారిమల మల్లమ్మ తన సంరక్షణలోకి తీసుకొని ప్రేమతో పెంచి చదువిస్తోంది. అమ్మమ్మ ఆదరణే కావేరికి ఇప్పుడు



బలం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువును ఏ మాత్రం వదలకుండా, పారామెడికల్ రంగంలో శ్రద్ధతో ముందుకు వెళ్తోంది. కుటుంబ పరిస్థితులు క్లిష్టంగా ఉండటం వల్ల కావేరికి విద్య కొనసాగించడంలో చాలానే కష్టాలు ఎదురవుతున్నప్పటికీ, తన భవిష్యత్తును వెలిగించుకోవాలని దృఢ సంకల్పంతో చదువుకుంటోంది. నేటి సమాజంలో ఇటువంటి విద్యార్థులను ప్రోత్సహించడం, వారి భవిష్యత్తును నిర్మించడంలో మనం భాగస్వాములు కావడం ఎంతో ముఖ్యం. జీవిత పోరాటాన్ని ధైర్యంగా ఎదుర్కొంటున్న అనిమల్ల కావేరి కథ అనేక మందికి ప్రేరణ. కావేరికి చదువుకునేందుకు కావేరి కుటుంబ సభ్యులు గ్రామస్తులు కోరుకుంటున్నారు.




## ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తుల రద్దీ

*చండూరు, 14 నవంబర్, ప్రభాతవార్త::*

కలిగిన చింతల ఆంజనేయ స్వామి దేవాలయం దాదాపు 300 సంవత్సరాల చరిత్ర కలిగి భక్తుల కోరికలు తీర్చే దేవాలయం గా పేరుగాంచింది. విశేష ప్రాధాన్యత పొందిన ఈ ఆలయంలో స్వామివారు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శిస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. దేవాలయంలో జరిగే నిత్య పూజలు, అలంకరణలు, నైవేద్యాలు భక్తులను మరింతగా ఆకట్టుకుంటూ, స్వామివారి ఆలయంలో శ్రద్ధ, నిబద్ధతతో నిర్వహించే కార్యక్రమాలతో దూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి తరలి వస్తుంటారు. ఆలయ అభివృద్ధి, సౌకర్యాల విస్తరణ కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలు సేవలు అందించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. పండుగల సమయంలో ఆలయం పరిసరాలు మరింత రద్దీగా మారి, ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు నిర్వహించబడతాయి. చిరకాలంగా భక్తుల విశ్వాసానికి నిలయంగా ఉన్న చింతల ఆంజనేయ స్వామి ఆలయం, ప్రజల ఆధ్యాత్మిక జీవితానికి మార్గదర్శకంగా కొనసాగుతోంది.

## విద్యార్థులు చెడు వ్యాసనాలు అలవాటు చేసుకోవద్దు



*కొండమల్లేపల్లి, 14 నవంబర్, ప్రభాతవార్త:*

విద్యార్థులు చెడు వ్యసనాలను అలవాటు చేసుకోవద్దని దేవరకొండ ఏఎస్పి మౌనిక పాఠశాల విద్యార్థులకు సూచించారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని విష్ణుకాంప్లెక్స్ మాంగళ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాల గురించి ఆమె విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదివే దశలో ఆనందం , ఆహ్లాదం కొరకు మత్తు పదార్థాల కొరకు బానిసలు కావద్దని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విషయాలను అనుసరించి శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. బాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చదువుకునే వయస్సులో మత్తుపదార్థాలకు అలవాటు పడితే జీవితం అంధకారం అవుతుందని హెచ్చరించారు. సెల్ఫోన్ ఆన్లైన్ గెమింగ్లకు అలవాటు పడకుండా పుస్తకాల పఠనంతో జ్ఞానాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్, మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్, పోలీస్ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్బో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



*కొండమల్లేపల్లి 14, నవంబర్, ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారత తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 14 వ తేదీ నుండి 21వరకు బాలల వారోత్సవాలు నిర్వహించడం జరుగు తాయని ఈ వారోత్సవాలలో విద్యార్థుల యొక్క సృజనాత్మకతను ప్రతిభను గుర్తించేందుకుగాను చిత్రలేఖనము, వ్యాసరచన, ఉపన్యాసం, ఫ్యాన్సీ దుస్తుల పోటీ, సంభాషణ పోటీ, అక్షర క్రీడ, పాటలు, ఆటలను రోజుకో వేడుకను నిర్వహిస్తూ బాలల దినోత్సవ వేడుకలు జరుగుతాయని, చివరగా 22న

## సన్ షైన్ లో ఘనంగా బాలల దినోత్సవం.




*చండూరు, 14నవంబర్, ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలో గల సన్ షైన్ పాఠశాలలో శుక్రవారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి సన్ షైన్ విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్సు కార్యక్రమం ద్వారా అలరించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆహ్లాద పరిచారు ఈ కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు కరస్పాండెంట్ కోడి వెంకన్న బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేటి బాలలే రేపటి భారత భవిష్యత్తుగా ఉంటారని ,క్రమశిక్షణతో మంచి నడవడికతో తల్లిదండ్రులకు పాఠశాలకు అదేవిధంగా భారతదేశానికి కూడా మంచి పేరు తీసుకురావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ , ప్రిన్సిపాల్ రవికాంత్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లేపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

*కొండమల్లేపల్లి, 14 నవంబర్, ప్రభాతవార్త:*

జూబ్లీహిల్స్లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో మల్లేపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు భారీగా చేరి టపాసులు కాలుస్తూ, పరస్పరం స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేమన్ రెడ్డి మాట్లాడుతూ, "నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ ప్రజల గుండెల్లో మరోసారి చోటు సంపాదించింది. వచ్చే ఐదేళ్లు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే ప్రజలకు సేవలు అందిస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మల్లేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థుల నృత్య ప్రదర్శనలతో వారోత్సవ వేడుకలు ముగుస్తా యని పాఠశాల కరస్పాండెంట్ ఎం ఆనంద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, దేశం గర్వించదగిన గొప్ప పౌరులుగా ఎదగాలని ప్రతి చిన్నారి దేశ ప్రతిష్టతను గౌరవాన్ని కాపాడాలని నెహ్రూ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫర్ హీన్ సుల్తానా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



*చండూరు ,14 నవంబర్, ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీ లో గల గాంధీజీ విద్యాసంస్థలలో నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం అంతర్జాతీయ బాలల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్యం అందరూ అనుభవించే . భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం అని అన్నారు . అదేవిధంగా అభం, శుభం తెలియని పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని, అందుకు సూచికగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవాలు జరుపుకుంటారని, అలాగే మనదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు, నెహ్రూ కు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారన్నారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారన్నారు. భారత తపాలా శాఖ ప్రతి సంవత్సరం ఈరోజు తపాలా బిళ్ళను విడుదల చేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఎంతో ఉన్నత స్థాయికి చేరాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు సాధిస్తారన్నారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసం స్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, తరుణ్ మాస్టర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం

*చండూరు 14 నవంబర్, ప్రభాతవార్త:*

చండూరు బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో గల వైన్స్. ను ఊరికి దూరంగా ఉండేలా చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశంకు శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు ఏ కాలపు ఆంజనేయులు, సయ్యద్ జావిద్ వినతి పత్రం అందజేశారు. బస్టాండ్ ప్రాంతంలో వైన్స్ ఉండడంవల్ల వివిధ పాఠశాలలకు వెళ్లే బాలికలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని వారు వినతిపత్రం కోరినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లో ఉన్న వైన్స్ పట్ల తీసుకున్న నిర్ణయం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు.

# మాధవరం పాఠశాలకు 2 లక్షల రూపాయల ఉపకరణాలు అందజేత

**శాలిగౌరారం .ప్రభాతవార్త. నవంబర్ 14**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాధవరం కలాన్ శాలిగౌరారం మండలం నల్లగొండ జిల్లా పాఠశాల ఆవరణంలో శుక్రవారం రోజు మాధవరం (కలాన్) ఉద్యోగులు గ్రూపు తమ విరాళం ద్వారా పాఠశాల అభివృద్ధి మరియు పిల్లల విద్యాభివృద్ధి కొరకు సమావేశం ఏర్పాటు చేసుకొని రెండు లక్షల రూపాయల విలువ చేసే వివిధ ఉపకరణాలని అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లగ్శెట్టి సత్య నారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా, యారాల అశోక్ రెడ్డి ఆర్డీవో నల్గొండ , పాలకుర్తి కృష్ణమూర్తి సర్ సీనియర్ సిటిజన్ అండ్ రిటైర్డ్ టీచర్, మరియు యమగోని చంద్రయ్య అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, మందుల సైదులు ఎంఈఓ శాలి గౌరారం మండలం , ఉంగ్రాతి కృష్ణయ్య మేనేజర్ ఐటి సింగరేణి కాలిరీస్ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి అశోక్ రెడ్డి ఆర్డీవో మాట్లాడుతూ, పిల్లలు తమ చేతుల్లో ఫోన్లు కాకుండా పుస్తకాలు పట్టాలని సూచన చేశారు, అదేవిధంగా తమ వంతు ఆర్థిక సహకారం మరియి సపోర్ట్ ఎప్పుడు ఉంటుం దని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో అనేకమంది వివిధ డిపార్ట్మెంట్లకి సంబంధించినటువంటి మాదారం కలాన్ ఉద్యోగులు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, కొంత మంది ఊరి ప్రముఖులు పాల్గొని ఇలాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకు పోవడం వల్ల



విద్యార్థుల విద్య మరియు మనో వికాస అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వ్యక్తులు పేర్కొన్నారు. ఇది మన పాఠశాలలో మొదటిసారిగా జరగడాన్ని స్వాగతిస్తూ, ఇట్లాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో కూడా తీసుకుంటే బాగుంటుంది అని చెప్పి వక్తలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఒక మొదటి అడుగుగా భావించాలని, తదుపరి కార్యాచరణ స్కూల్ మరియు పిల్లల అభివృద్ధి కోసం నిరంతరంగా చేస్తామని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గత 15 రోజులుగా జరిగినటువంటి ఈ కాంట్రిబ్యూషన్ సేకరణ కార్యక్రమంలో చురుగ్గా పనిచేసినటువంటి శ్రీ తంగేళ్ల వీరస్వామి స్కూల్ టీచర్ , అనుమాల శ్రీనివాస్ టీచర్ మామిడి సైదులు గెజిటెడ్ హెడ్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు డిండి బస్సును పునరుద్ధరించాలి

**డిండి, నవంబర్ 14, ప్రభాతవార్త,**



డిండి మండలంలోని ఎంపీడీఓ గారిని కలిసిన అఖిల భారత యువజన సమాఖ్య నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, అఖిల భారత విద్యార్థి సమాఖ్య డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్, కందుకూర్ డిండి బస్సు గత 2 వారాలు రావడం లేదన్నారు. మొంథ తుఫాన్ కారణంగా సింగరాజుపల్లి ప్రాజెక్ట్ లోకి వరద నీరు రావడం వలన రోడ్డు మొత్తం నీటితో నిండిపోయిందని, బస్సు డిండి కి రాలేదని దీంతో ఈ రెండు వారాల నుండి విద్యార్థులు కాలేజీకి స్కూల్ లకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. నిన్నటి నుండి మళ్లీ డిండి కి బస్సు రావడం జరుగుతుంది కాని సింగరాజుపల్లి ప్రాజెక్ట్ లో ఉన్న రోడ్డు మొత్తం ప్రమాదకరంగా ఉంది కావున బస్సు డ్రైవర్ మేము రాలేము అంటున్నారని, ఏదైనా ప్రమాదం జరిగే అకకాశం ఉంది అంటున్నారు. అదే విధంగా తవక్లాపూర్ గ్రామం నుండి నగర దుబ్బతండ మీదుగా డిండి కి బస్సు రావడానికి అవకాశం ఉందని, కాని నగర దుబ్బ తండ వద్ద వర్షం వచ్చి రోడ్డు కోతకు గురి అయిందని, ఆ రోడ్డు మట్టి పోసి గుంతలను పూడిస్తే బస్సు వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు, ప్రయాణికులకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని, గత ప్రభుత్వంలోనే బిటి రోడ్డు నిర్మించాలని, శిలాఫలకాలను ఓపెన్ చేయడం జరిగిందని, కాబట్టి త్వరగా బీటీ రోడ్ నిర్మించాలని ఎంపీడీఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్, విద్యార్థులు రమేష్, సాయిచరణ్, ప్రమోద్ సిద్ధార్థ్,అనిల్, తేజసాగర్, శివ, వంశీ, సాయికుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కట్టంగూర్‌లో కాంగ్రెస్ నేతల సంబరాలు

**కట్టంగూర్, నవంబర్ 14, ప్రభాతవార్త,**

ఉప ఎన్నికల్లో భాగంగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ విజయం సాధించడం పట్ల కట్టంగూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి విజయోత్సవ ర్యాలీ సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు శ్రీనివాసరెడ్డి. ఈదులూరు మాజీ ఎంపీటీసీ చింతా వెంకట్ నర్సు, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణ, మాజీ డైరెక్టర్ మర్రి రాజారత్నం, కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివ శంకర్, కుంభం అనిల్ రెడ్డి, కొంపెల్లి యాదయ్య గౌడ్, కానుగు లింగయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, పిన్నపురెడ్డి



మధురెడ్డి, మాజీ వార్డు సభ్యులు పొడిచేటి శ్రీకాంత్, యూత్ నాయకులు ఐతగోని సైదులు, మల్లిఖార్జున్, పొడిచేటి సైదులు, అంతటి రామకృష్ణ, యామ గోని వెంకట్, మాతంగి ప్రశాంత్, దగడ్ మధు, సంపత్, రెడ్డిపల్లి నాగరాజు, సురేష్, నర్సింగ్ సైదులు, బన్నీ సన్నీ, వేణు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**చిట్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త** స్థానిక గ్రీన్ లో పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు వివిధ వేషా ధారణలో అలరించరు, అనంతరం జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవల గుర్తు చేసుకుంటూ ఉపన్యాస పోటీలను నిర్వహించారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశాడని, భారతదేశాన్ని గణతంత్ర రాజ్యాంగ రచనలు నెహ్రూ కీలక పాత్ర పోషిం చాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణు గోపాల్ రెడ్డి, ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయులు, రాము, రమేష్, లింగయ్య, ఫరీద్, శేఖర్, సురేష్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పామన్ గుండ్ల స్కూల్లో బాలల దినోత్సవం

**కట్టంగూర్, నవంబర్ 14, ప్రభాతవార్త,**



మండలంలోని పామనగుండ్ల లో గల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో బాలల దినోత్సవం, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు నెహ్రూ, భరతమాత , సరోజినీ నాయుడు వేషధారణ చేశారు. వివిధ రకాల ఫుడ్ ఐటమ్స్ తీసుకుని వచ్చారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. గిరిధరాచారి, ఉపాధ్యా యిని పి.కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఉప ఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

## నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా మెయిన్ సెంటర్లో స్వీట్లు పంపిణీ చేసిమున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 14** నకిరేకల్ మున్సిపాలిటీలో శుక్రవారం జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యాదవ్ బీ.ఆర్.ఎస్ అభ్యర్థి మాగంటి సునితపై భారీ ఓట్ల మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా శాసన సభ్యులు వేముల వీరేశం పిలుపు మేరకు మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి.. మెయిన్ సెంటర్లో స్వీట్లు పంపిణీ చేసి ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకొని విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురారి శెట్టి కృష్ణమూర్తి , కౌన్సిలర్లు గాజుల సుకన్య , కందాల బిక్షం రెడ్డి , పోతుల సునిత రవీందర్ , చౌగోని రాములమ్మ సైదులు , రాచకొండ సునిల్ , కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి , లింగాల వెంకన్న మరియు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# ఉద్దీపన పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 14**



నకిరేకల్లోఉద్దీపన వివిఎం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు వివిధ రకాల జాతీయ నాయకుల వేషధారణలో ప్రదర్శనలు ఇచ్చారు. సాంస్కృతిక మెసేజ్ ఓరియెంటెడ్ కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ బాలల దినోత్సవ సెలబ్రేషన్స్ వేడుకలకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంబయ్య, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కవి రచయిత డాక్టర్ బెల్లి యాదయ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ జీవితంలో బాల్యదశ అత్యంత విలువైనదని వారు తెలిపారు. విద్యార్థు లందరూ ఆడుతూ పాడుతూ చదువుతూ అభివృద్ధి వైపు పయ నించాలని పిలుపునిచ్చారు. మాజీ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటామని నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టమని తెలిపారు. విద్యార్థులు సమాజంలోని చెడును పక్కకు పెట్టి భావిభారత పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థుల అభివృద్ధి పురోగతిపై పిటిఎం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగాధరి భద్రయ్య అబ్జర్వర్ రామకృష్ణ కోఆర్డినేటర్ చెరుకు సతీష్ ప్రైమరీ హెడ్మాస్టర్ రామయ్య ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

### వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి

**చిట్యాల రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :** ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో అయిల్ పామ్ పంటల సాగు విధానంపై శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట మిగతా పంటలను పోల్చుకుంటే ఖర్చు చాలా తక్కువగా ఉంటుం దన్నారు. ఈ పంటకు చీడపీడ పురుగుల బెడద తక్కువ ఉంటుందని, ఆయిల్ పామ్ పంటకు ఎరువులు కూడా తక్కువగా వాడు కోవచ్చని సూచించారు. దీనివల్ల రైతులకు ఉపయోగమే కాకుండా పంట మార్పిడీ చేయడం వల్ల నేల సారవంతం కూడా పెరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తాయన్నారు. నాలుగో సంవత్సరం నుంచి రైతుకు పంట చేతికి వస్తుంది. మొదటి నాలుగు సంవత్సరాల వరకు ప్రభుత్వమే నిర్వహణ ఖర్చులు భరిస్తున్నదని తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు మొక్కజొన్న, పత్తి, వేరుశనగ లాంటి పంటలను అంతర పంటగా సాగు వేసుకోవచ్చని, నాలుగో సంవత్సరం నుంచి పంట దిగుబడి వస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు మొదటి నాలుగు సంవత్సరాల్లో అంతర పంటల సాగుకు, కలుపు తీయడానికి, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం ఎకరానికి రూ.4,200 ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. మార్కెట్లో రూ.193 ఉన్న మొక్కలను సబ్సిడీపై కేవలం రూ.20కే రైతులకు సప్లై చేస్తోందని, డ్రిప్ యూనిట్ ఖర్చులో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీగా అందిస్తోందని, ప్రతిరైతు



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నందున ఆసక్తితో పలువురు రైతులు సాగుచేస్తామని పేర్లను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. అంతకు ముందు సహకార వారోత్సవాల సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయంలో ఆయన సహకార జెండాను రైతులు, డైరెక్టర్లతో కలిసి ఎగురవేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ జ్యోతిర్మయి, పతాంజలి సంస్థ మేనేజర్ వినయ్ కుమార్, మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, డైరెక్టర్లు గంగాపురం భాస్కర్ గౌడ్, మామిడి శ్రీరాములు, బోయపల్లి స్వామి గౌడ్, సీఈవో బొంతల రాజిరెడ్డి, ఏఈవో కృష్ణకుమారి, మాజీ సర్పంచులు దేశబోయిన మల్లమ్మపాపయ్య, సామిడి మోహన్ రెడ్డి, మాజీ సింగిల్విండో వైస్ చైర్మన్ కొంపల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం, పాలసంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ వార్డు సభ్యులు అంశల సత్యనారాయణ, ఏనుగు పద్మారెడ్డి, మాజీ ఎఎంసీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, పాలసంఘం మాజీ చైర్మన్ కర్నాటి మల్లారెడ్డి, రైతులు మేడి స్వామి, దేశబోయిన మల్లేష్, దేవరపల్లి ప్రతాప్ రెడ్డి, సుర్కంటి నర్సిరెడ్డి, నాతి కాటమయ్య, మెట్టు యాదయ్య, దాసరి కిష్టమ్మ పాల్గొన్నారు.

# సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

### 80 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణి

### సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి



**పెద్ద అడిశర్లపల్లి,14 నవంబర్ ప్రభాతవార్త:** అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్బంగా సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడిపల్లి, కేశంనేనితండా పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమవేశంలో ఎంఈఓ సముద్రాల శ్రీనివాస్, సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలిగిరి పర్యావరణ పరిరక్షణపైన విద్యార్థులకు అవగాహన అవగాహన కల్పించారు, గుడిపల్లి మండలం కేంద్రం, కేశంనేనిపల్లి మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థుని విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాలుష్య కొరలలో చిక్కుకున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి విద్యార్థులు నడుంబిగించాలని, దానికి మొదటగా ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, భూమిపై పుట్టిన మనిషిగా, భూతల్లిని కాపాడుకునే బాధ్యత, తరగతి గదుల నుంచి ప్రారంభించాలన్నారు. ప్రభుత్వాలు ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు చేపట్టినప్పటికీ ప్రజలలో చైతన్యం రాక ప్లాస్టిక్ వాడకం తో ప్రజలు అనా రోగ్యానికి గురవుతున్నారు. పాఠశాల విద్యార్థులు సైతం ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తాగుతూ, బాల్యంలోనే అనారోగ్యాలు గురి కావడం జరుగు తుంది. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే, నాణ్యమైన చదువు అభ్యసించి ఉన్నతమైన స్థానాలను అధిరోహిస్తారని తదనంతరం ఆరోగ్య భారతావని నిర్మాణం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దానికి నా వంతు ప్రయత్నం గా స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ మొదటగా పాఠశాలనుండే ప్రారంభించాను అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండలాధికారి సముద్రాల శ్రీనయ్య గారు ప్రభుత్వ పాఠశాలలో చదివే అటువంటి విద్యార్థుల, ఆరోగ్య రక్షణకు, సిఎస్ ఫౌండేషన్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం గర్వించదగ్గదన్నారు. ఆరుగురు ఉన్న విద్యార్థుల నుండి 80 మంది విద్యార్థులను పాఠశాలలో చదివే విధంగా వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీను అన్నయ్య గారితో పాటు, పాఠశాల హెడ్మాస్టర్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**నల్గొండ రూరల్ నవంబర్ 14, ప్రభాతవార్త:** నల్గొండ మండలంలోని ఖాజీ రామారం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాల దినోత్సవం వేడుకలు ప్రధానోపాధ్యాయులు యుగేంధరా చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శన పలువురిని అలరించాయి. హెచ్ఎమ్ యుగేంధరా చారి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే చదువు ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని ముందుకు వెళ్లాలని, బలమైన లక్ష్యంతో చదువు కొనసాగిస్తే గమ్యం చేరుకోవడం సులభతరం అవుతుందని, విద్యార్థులు ఆ దశగా అడుగులు వేయాలని, బంగారు భవిష్యత్తును చదువుతోనే నిర్మించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధిక, బిక్షం, భారతి, పారిజాత, నాగయ్య, రామకృష్ణ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**చిట్యాల రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాలకూరి చంద్రయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందాడు. వైద్యఖర్చులకు సంబంధించిన బిల్లులతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి రూ. 10,500 విలువైన చెక్కు మంజూరైంది. ఈ చెక్కును శుక్రవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లబ్ధిదారుడి భార్య ఇందిరకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరు సీఎం సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, గుత్తా రవీందర్ రెడ్డి, అనంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.






## ర్యాగింగ్ వ్యతిరేక జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 14** నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ర్యాగింగ్ వ్యతిరేక జిల్లా స్థాయి కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన సమావేశమై ఇటీవల ప్రభుత్వ వైద్య కళాశాలలో సంభవించిన ర్యాగింగ్ సంఘటనలపై చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ జె.సత్య నారాయణ, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు ప్రిన్సిపల్ ఆర్ రాధాకృష్ణ, సామాజిక కార్యకర్త సురేస్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటింటెంట్అరుణకుమారి, విద్యార్థిసంఘాల ప్రతినిధులు, హాజరయ్యారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు పార్టీ శ్రేణులు సంబరాలు

**పెద్ద అడిశర్లపల్లి, 14నవంబర్ ప్రభాతవార్త:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి పీఏ పల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు, పీఏ పల్లి మండల కేంద్రంలో సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలను జరుపుకున్నారు, అనంతరం బాణాసంచాలు పేల్చడంతో పాటు కేక్ కట్ చేసుకుని ఒకరికొకరు స్వీటును తినిపించుకోవడం జరిగింది, కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, నాయకులు ఘనపురం శంకర్, బోల్లి గోర్ల కొండల్ యాదవ్, గొర్ల శ్రీనివాస్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర ముత్తయ్య, లక్ష్మయ్య, గోవర్ధన్, బోల్లి గొర్ల కోటేష్ యాదవ్, హతిరం నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్, ఆర్, లక్ష్మణ్ నాయక్, శివశంకర్, శ్రీనివాస్ చారి, చంటి తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల చరిత్రలో సీపీఐకు ప్రత్యేక స్థానం

## సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**గుండాల నవంబర్ 14 ప్రభాతవార్త:** దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ కి ప్రత్యేక స్థానం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు శుక్రవారం ఆయన గుండాల మండలం మరిపడగ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కౌన్సిల్ సమావేశం గురువారం జరిగింది. గూడెపు వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పలు విషయాలను ప్రస్తావించారు.సీపీఐ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న చారిత్రక సమయంలో పార్టీ మరొక కొత్త శతాబ్దంలో అడుగుపెడుతుండటం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. 1925 డిసెంబర్ 26న స్థాపితమైన సిపిఐ భారత స్వాతంత్ర్య పోరాట కాలం నుంచి ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ప్రజా మనసులను గెలుచుకున్న ఏకైక పార్టీ అని దామోదర్ రెడ్డి పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ, పార్టీ శత వసంతాల వేడుకలను గల్లీ నుంచి ఢిల్లీ వరకు జెండాలు ఎగరవేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో 100 జెండాలను ఏర్పాటు చేయాలని, అలాగే ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభను విజయ వంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ నెల 21న



జరగనున్న సిపిఐ బస్సు యాత్రకు ఘన స్వాగతం పలకడం, కొత్త సభ్యత్వాల నమోదును వేగవంతం చేయడం, శాఖా సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడం వంటి సూచనలు కూడా ఆయన ఇచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరి నిర్మూలన నుండి భూమి కోసం భూకోసం సాగిన పోరాటాల్లో సిపిఐ కీలక పాత్ర వహించిందని, లక్షల ఎకరాల భూమిని భూమి లేని నిరుపేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీదేనని ఆయన గుర్తుచేశారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. హరిచంద్ర, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, శ్రీను, స్వామి, ఉప్పు లకొమురయ్య, బిక్షం, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనంతుల యాదగిరి సేవలు చిరస్మరణయం

## సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి




గుండాల ,నవంబర్ 14 ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో కొనసాగిన ప్రజా ఉద్యమంలో పాలుపంచుకొని అమరులైన అనంతుల యాదగిరి సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదా శ్రీరాములు అన్నారు. శుక్రవారం వారు గుండాల మండలం మరిపడగ గ్రామంలో అనంతుల యాదగిరి స్తూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారి ఇంటి వద్ద సిపిఐ గ్రామ కార్యదర్శి యాదయ్య అధ్యక్షతన సంస్మరణ సభ జరిగింది.సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోద శ్రీరాములు మాట్లాడుతూ అనంతుల యాదగిరి సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ పట్ల ఆయనకున్న అంకితభావం, బడుగు,బలహీన వర్గాల కోసం చేసిన పోరాటం, గ్రామంలో జరిగే అన్యాయాలపై ప్రాణాలకు తెగించి నిలబడ్డ ధైర్యసాహసాలను వారు గుర్తుచేశారు.సిపిఐ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండి పోతుందని, పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రజలను చైతన్యపరుస్తూ చివరి శ్వాస వరకు పార్టీ కోసం యాదగిరి పని చేశారన్నారు . గుర్రం యాదగిరి రెడ్డి విజయం కోసం కూడా ఈ ప్రాంత ప్రజల్లో జాగృతి కలిగించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. హరిచంద్ర, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మోత్కూరు మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, మండల కార్యవర్గ సభ్యులు కొమురయ్య, సత్యనారాయణ, స్వామి, జి. వెంకన్న, మరిపడగ గ్రామ మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ సింగారం ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శిగా గీస ఆనంద్

**భువనగిరి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త :**

భువనగిరి పట్టణం బ్రాహ్మణవాడలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ ఆధ్వర్యం లో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడేపల్లి మోహన్ రావు హాజరై మాట్లాడుతూ గ్రామ గ్రామాన విశ్వహిందూ పరిషత్ ను బలోపేతం చేయాలని అన్ని దేవాలయాల్లో సత్సంగాలు నిర్వహించి సేవా కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హిందూ సమాజంపై ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న దాడులను దైవ బలంతో తిప్పి కొట్టాలని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తుపై దృష్టి సారించాలని, బజరంగ్దళ్ నషా ముక్త్ కార్యక్రమంలో భాగంగా సేవ కార్యక్రమాలు చేపట్టాలని గ్రాంథి సువార్త తెలిపారు. ఈ సమావేశంలో విశ్వహిందూ



పరిషత్ యాదాద్రి జిల్లా కార్యదర్శిగా గీస ఆనంద్, సహకార్యదర్శిగా భువనగిరి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా సుక్కల శ్రీశైలం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా పద్మ, బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ గా బింగి భరత్, జిల్లా సహ్ గోరక్ష ప్రముఖ్ గా కూర వెంకటేష్, విశ్వహిందూ పరిషత్ యాదాద్రి ప్రఖండ కార్యదర్శిగా దూశెట్టి పవన్, బజరంగ్దళ్ భువనగిరి నగర సంయోజక్ గా జడల అక్షయ్, సహసంయోజక్ గా విక్రమ్, దుర్గా వాహిని, నగర సంయోజకగా కోల ప్రణీత గార్లను నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో మాతృ శక్తి తెలంగాణ రాష్ట్ర సహ్ సంయోజక్ సిద్ది శ్రీవాణి, విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి, సహకారదర్శి గరిశ శేఖర్, బురుగు సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనంతరెడ్డి, సత్సంగ్ ప్రముఖ్ పెదగాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని ఉపాధిని సృష్టించుకోండి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** విద్యార్థులు కాలానుగుణంగా వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఉద్యోగ,ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ సూచించారు. భువనగిరి పట్టణంలోని ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసినవృత్తి నైపుణ్యం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్, ట్రైనింగ్ లెర్నర్ కిట్స్ ను ఆయన ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదిత వొకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బెంగళూరులోని స్కిల్ ఇండియా బ్రిడ్జ్ సెంటర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ,ప్రైవేటు రంగాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలకు సిద్ధమయ్యేలా శిక్షణ అవసరమని ఆయన పేర్కొన్నారు.సి ఎస్ సి యాదాద్రి భువనగిరి జిల్లా మేనేజర్ బుగ్గ శ్రీధర్ మాట్లాడుతూ, కంప్యూటర్స్, రిటైల్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్, జాబ్ స్కిల్స్, టైలరింగ్ !! మగ్గం, నర్సింగ్ తదితర విభాగాల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులను అభినందించారు.సంస్థ డైరెక్టర్ రమణ వాసు మాట్లాడుతూ, గ్రామీణ,పట్టణ పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీయువకులు, మహిళలకు ఉచితంగా నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను కల్పించడమే సంస్థ లక్ష్య మన్నారు. శిక్షణ పొందాలనుకునే వారు ఉదిత వొకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బ్రిడ్జ్ సెంటర్ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉదిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి పాశం అలివేలు జనార్దన్, డైరెక్టర్లు చేగూరి యాదయ్య, రమణ వాసు, ట్రైనింగ్ టీచర్లు పి. విజయ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.






# జోరుగా రేషన్ బియ్యం అక్రమ దందా

## నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు



**రామన్నపేట, నవంబర్ 14 ప్రభాతవార్త** మండలంలో రేషన్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతోంది. తాజాగా గురువారం సిరిపురం గ్రామంలో ఓ వ్యవసాయ బావి వద్ద అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. మహేందర్ నాయక్ అనే వ్యక్తి గ్రామంలోని నర్సి రెడ్డి కి చెందిన వ్యవసాయ భూమి వద్ద షెడ్ ను ఏర్పాటు చేసుకొని అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిలువ చేస్తూ దందాను కొనసాగిస్తుండగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు షెడ్డులో నిల్వచేసిన 43 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా తరలించిన మహేందర్ నాయక్ పై తగిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ఇదే కాకుండా మండలంలో పలు గ్రామాల్లో ఉన్న కోళ్ల ఫారాలకు రేషన్ బియ్యం కొంతమంది వ్యక్తులు తరలిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. వీటిని కూడా సంబంధిత అధికారులు అరికట్టాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

రామన్నపేట, నవంబర్ 14 ప్రభాతవార్త



స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాని ఆధునిక భారత నిర్మాత పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జవహర్లాల్ దేశానికి చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు.ఈ కార్య క్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, నాయకులు జినుకల ప్రభాకర్, మొహమ్మద్ నాజర్, వనం చంద్రశేఖర్, గుత్తా నర్సి రెడ్డి, బొడ్డు సాలయ్య, సాల్వేరు లింగం, మొహమ్మద్ అక్రం, గురుకు శివ, అప్పం లక్ష్మీనర్సు, కోట సుధాకర్, రాపోలు రాజశేఖర్, లేంకల ప్రవీణ్, మొహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ కరీం, పల్లపు రవి, కక్కిరేని రవీందర్, పాపయ్య, గోవింద్ రెడ్డి, బైరబోయిన శోభ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకే పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ప్రజలు

## మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

**భువనగిరి రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గణవిజయం సాధించిన సందర్భంగా శుక్రవారం భువనగిరి మదన కేంద్రంలోని జగ్జీవన్ రావ్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ ఆవేస్ చిస్తీ హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాలను చూసి ప్రజలు ఓట్లు వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తా

ఎమ్మెల్యే బీఎల్ఆర్.





**మిర్యాలగూడ. నవంబర్ 14, ప్రభాతవార్త:** మిర్యాలగూడ నియోజకవర్గంలోని యాద్రాద్రి పవర్ ప్లాంట్ ద్వారా మంజూరైన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని పనులు త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్) అన్నారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని దామరచర్ల మండల కేంద్రంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి విద్యార్థినిలతో మమేకమై వారి యోగక్షేమాలు తెలుసుకొని మిఠాయిలు,చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నైతిక విలువలు, ఉత్తమ క్రమశిక్షణ, పెద్దలను గౌరవించే తత్వాన్ని పెంపొందించుకొని విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు పునాదులు వేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి విద్యాభ్యాసానికి వచ్చే బాలికల సంరక్షణ బాధ్యతలు గురుకులాలు కేజీబీవీలు తీసుకొని వారిని ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించాలన్నారు. సామాజిక రుగ్మతలైన బాల్యవివాహాలను నివారించాలని బాలల హక్కుల పరిరక్షణకు కృషిచేసి వారిని హింసించడం చట్టరీత్యా నేరమన్నారు. ఆయన వెంట ఎంపీడీవో అలివేలు మంగమ్మ, ఎంఈఓ ఎం బాలాజీ నాయక్, ప్రత్యేక అధికారి కవిత తదితరులున్నారు.

# పట్టణ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా

ఎమ్మెల్యే బీఎల్ఆర్.



**మిర్యాలగూడ, నవంబర్ 14. ప్రభాతవార్త:** మిర్యాలగూడ పట్టణంలోని ఆవాస వార్డులతో పాటు మురికివాడల అభివృద్ధి తో పట్టణ సమగ్ర అభివృద్ధికి పనిచేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో 70 కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో మిర్యాలగూడ అభివృద్ధి కాగితా లకే పరిమితమైందని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణాన్ని అస్తవ్యస్తంగా చేపట్టారన్నారు. పట్టణ అభివృద్ధిలో జరిగిన తప్పుదురు సరి చేసేందుకు తమకు 2 ఏళ్ల సమయం పట్టిందని పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన తాను ఈ విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పించి అభివృద్ధి నిధులకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీ నిర్మాణాలు సిసి రోడ్లు ఏర్పాటుతోపాటు స్మశాన వాటికల నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ వార్డ్ కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి రుణాలు రెడ్డి, కొమ్ము శ్రీనివాస్,వల్ల వెంకన్న యాదవ్, రవి నాయక్, డి ఈ వెంకన్న, నాయకులు పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో కాంగ్రెస్ విజయోత్సవ వేడుకలు.. స్వీట్లు పంపిణీ

మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగ యాదవ్, పొదిల శ్రీనివాస్, ముదిరెడ్డి నర్సిరెడ్డి లు పాల్గొని రాజీవ్ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి రాజీవ్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో బాణసంచాలు కాల్చి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు 6 గ్యారెంటీ పథకాల వల్ల కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఎంత సంతృప్తిగా ఉన్నారని ఉప ఎన్నిక ఫలితం నిరూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు నాగు నాయక్, కాంగ్రెస్ మైనార్టీ జిల్లా చైర్మన్ సలీం,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, ఆరిఫ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, బెజ్జం సాయి, రమేష్ నాయక్, బొంగరాల కిరణ్, సైదులు, సిద్దు నాయక్, వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు పట్ల హర్షం

రామన్నపేట, నవంబర్ 14 ప్రభాతవార్త

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును హర్షిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సుభాష్ సెంటర్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నవీన్ యాదవ్ కు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్లో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ ఈ విజయం కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని, ప్రజాస్వామ్య విలువలు, అభివృద్ధి పట్ల కట్టుబాటుతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకి ఇది మరొక గొప్ప విజయపథం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, మొహమ్మద్ నాజర్, బొడ్డు సాలయ్య, అయ్యడపు నర్సిరెడ్డి, మొహమ్మద్ అక్రం, మొహమ్మద్ కరీం, ఆముద లక్ష్మన్, గురుకు శివ, కోట సుధాకర్, బషీరుద్దవుల, కునురు కృష్ణ, మొహమ్మద్ రిజ్వాన్, నోముల ప్రవీణ్, లెంకల ప్రవీణ్, గొలుసుల ప్రసాద్, మేకల మల్లయ్య, రాపోలు ఉపేందర్, సింగరాజు యశ్వంత్, మొహమ్మద్ అజర్, కందుల శివ, బిక్షం, లవణం సాయి, గంగపురం శంకర్, చిప్పలపల్లి రామచంద్రం, పల్లపు రవి, కక్కిరేని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా బాలల దినోత్సవం

మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోనే సీతారాంపురం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. మిర్యాలగూడ సిడిపిఓ మమత ఆదేశానుసారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో అలరించారు. చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవం గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికమైన ఆహారం అందుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ పద్మ తెలిపారు. లబ్ధిదారులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు బాలింతలు పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. చిన్నారులు వివిధ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు షబానా, షాహిన్, మేహరాజ్, రాదాభాయ్ జగదీశ్వరి, సైదమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బీసీల ఐక్యత కి కృషి చేయాలి .: లింగంపల్లి చిరంజీవి

మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త

బీసీల ఐక్యతకు కృషి చేయాలని రాజ్యాధికార సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణ పరిధిలో 29, 30 వార్డ్ కమిటీల ప్రతినిధులకు నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు పర్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి అన్నారు. బీసీ బిల్లు ఆమోదం కోసం అఖిలపక్ష భేటీ ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే బీసీ అభ్యర్థుల విజయానికి బీసీ కులాలు సహకరించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో పట్టణ కో కన్వీనర్ భూతరాజు లలిత, 29వ వార్డ్ మహిళా విభాగం వార్డ్ అధ్యక్షురాలుగా మచ్చ మంజుల, 30వ వార్డ్ ఆలేటి అంజిత, లక్ష్మమ్మ, సైదమ్మ కళమ్మ, సుహానా రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి విక్రయాలకి స్పెషల్ డ్రైవ్

**ఇన్చార్జి ఏ డి ఏ సైదా నాయక్**

మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పత్తి రైతుల సౌకర్యార్థం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు మిర్యాలగూడ ఇంచార్జి ఏ డీ ఏ ధీరావత్ సైదా నాయక్ శుక్రవారం తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు మిర్యాలగూడ డివిజన్లోని మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లో పత్తి రైతులు తమ పంటలు అమ్ముకునేందుకు శని, ఆదివారం రెండు రోజుల పాటుతమ సమీపంలో ఉన్న రైతు వేదికకు వచ్చి ఏ ఈ ఓ ల సహాయం తో 'కిసాన్ కపాస్ యాప్ ' ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. పత్తిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పత్తి విక్రయ ప్రక్రియను సులభతరం చేసుకోవాలని కోరారు.

# మహిళ మెడలో పుస్తెల తాడు చోరీ

**మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త** మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ జరిగిన సంఘటన శుక్రవారం మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలో వెలుగు చూసింది. టూ టౌన్ పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం.... పట్టణంలోని బంగారుగడ్డకు చెందిన శిరంశెట్టి లక్ష్మీ మధ్యాహ్నం నడుచుకుంటూ వెళ్తుండగా తన వెనకాల నుండి బైక్ పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి తన మెడలో నుంచి సుమారు 3 తులాల బంగారు పుస్తెల తాడు ను లాక్కొని వెళ్లినట్లు ఆరోపించింది. బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ దర్యాప్తులు పేర్కొన్నారు.

# మెరుగైన సేవలతో ప్రజలకు భరోసా కల్పించడమే లక్ష్యం





నేరేడుచర్ల నవంబర్14

నేరేడుచర్ల పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలు అందిస్తూ ప్రజలకు భరోసా కల్పించడమే లక్ష్యమని సూర్యాపేట జిల్లా ఎస్ పి కే నరసింహ అన్నారు, ఆయన శుక్రవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల లో భాగంగా తనిఖీ చేసి సీసీ కెమెరాలను ప్రారంభించినసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తరతమ భేదం లేకుండా ప్రజలలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలన్నారు, పకడ్బందీ సేవలతో నేరాల ను అదుపు చేయడంతో గతంలో కన్నా నేరాల సంఖ్య తగ్గిందని తెలిపారు, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వినియోగం, దొంగతనాలు దోపిడీల ను కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని నివారించామన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో అశాంతి అభద్రత భావం లేకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు, హుజూర్నగర్ నియోజకవర్గంలో సేఫ్ హుజూర్నగర్ సర్కిల్ ప్రాజెక్టులో భాగంగా సర్కిల్ పరిధిలో 150 నుండి 200 సీసీ కెమెరాలను, నేరేడుచర్ల లో 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు, సీసీ కెమెరాలతో అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణా నేరాలను నిరోధించవచ్చని సులువుగా గుర్తించవచ్చని తెలిపారు, సీసీ కెమెరాలు కంట్రోల్ సెంటర్ జిల్లా కేంద్రానికి అనుసంధానంగా పనిచేస్తాయి అన్నారు,సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించి సొంతంగా కూడా ఏర్పాటు చేసుకొని రక్షణకు తోడ్పడునందించాలని పిలుపునిచ్చారు, తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణము, రికార్డులను, పరిపాలన విధానాన్ని, సిబ్బంది సేవలను, సమయం పాలన, వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కారం, తదితర వాటిని తనిఖీ చేసి సంతృప్తి చెందారు, రానున్న సంవత్సరంలో వీటిపై మరింత మెరుగైన సేవలందించడానికి ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు, నేరేడుచర్ల మండలం నల్లగొండ జిల్లాకు సరిహద్దుని ఈ మండలంలో అధికంగా వరి దిగుబడి అవుతుందని తెలిపారు, రాష్ట్రంలో వరి ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ఇస్తుండడంతో ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యాన్ని తీసుకొచ్చి అక్రమ రవాణా జరిగే అవకాశం ఉన్నందున జిల్లా సరిహద్దులను అప్రమత్తం చేసి అక్రమ వరి ధాన్యం రాకుండా నిరంతరం పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు,జిల్లా సరిహద్దు మండలం కాబట్టి అవసరమైన తనిఖీలను చేపడుతున్నట్లు తెలిపారు, ఎస్ ఐరవీందర్ ను అభినందించిన ఎస్ పి.... ఇటీవలప్రమాదవశాత్తు మూసీ నదిలో పడి చనిపోయిన మూసి బాలిక మృతి దేహాన్ని వెలికితీయడంలో వృత్తి పట్ల నిబద్ధత పాటించి కృషిచేసిన నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ ను అభినందించి శాలువాతో సన్మానించారు, ఎస్ పి గారి వెంట కోదాడ డీఎస్ పి శ్రీధర్ రెడ్డి, డిసిఆర్ బి డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ రామారావు, హుజూర్ నగర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ చరమందరాజు, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్, డి సి ఆర్ బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్, సీసీ సందీప్, ఏఎస్ఐ రాములు పోలీస్ సిబ్బంది

# కృషి విజ్ఞాన కేంద్రం ను సందర్శించిన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 14, (ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణం లోని గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు విద్యా వైజ్ఞానిక అవగాహనలో భాగంగా శుక్రవారం నియోజక వర్గ పరిధిలోని గడ్డిపల్లి లో గల కృషి విజ్ఞాన కేంద్రం ను సందర్శిం చారు, కృషి విజ్ఞాన కేంద్రం అధి కారులు విద్యార్థులకు కృషి విజ్ఞా న కేంద్రం యొక్క ప్రాధాన్యత ను వివరించారు,అలాగే కృషి విజ్ఞా న కేంద్రం రైతులకు ఎలా ఉప యోగం, భూసార పరీక్షలు నిర్వ హించే విధానం, భూసార పరీ క్షలు సంబంధించిన పరికరాలు, భూ సార పరీక్షల నిర్వహించడం వల్ల భూమిలో అనుకూలమైన పంట లు ఎలా పండించుకునే అవకా శం ఉంటుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు, అజోతా బయో ఫర్టిలైజర్స్, ప్లానిటేషన్ యొక్క ఉపయోగాలు, డ్రిప్ ఇరిగేషన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రీన్ వుడ్ పాఠ శాల చైర్మన్ తుమ్మ మర్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను మంచి విజ్ఞానాన్ని అంధిచడంతో పాటు అన్ని రంగా ల్లో అభివృద్ది చెందేలా కృషి చేస్తు న్నట్లు తెలిపారు. పాఠశాల డైరె క్టర్ శ్రీమతి తుమ్మ సరిత కుమా రి, కరస్పాండెంట్ కృష్ణారావు ప్రిన్సి పల్ రాజారెడ్డి, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు




# విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి



నేరేడుచర్ల నవంబర్ 14 ప్రభాతవార్త

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నేరేడుచర్ల పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు,ఆయనశుక్రవారం జాతీయబాలల దినోత్స వం,భారతరత్న స్వతంత్రభారత తొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి మహోత్స వం, సందర్భంగా నిర్వహిం చిన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల పురోభివృద్ధి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమిష్టి బాధ్యతతోనే సాధ్యమవు తుందని విద్యార్థుల చదువులపట్ల పాఠశాల అనంతరం ఇళ్లవద్ద తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించాలని కోరారు పాఠశాలల్లో ప్రభుత్వం అన్నివసతులు సదుపాయాలు కల్పిస్తుందని పదవ తరగతిలో ఉత్తమఫలితాలు,100!! ఫలితాల సాధనలో తల్లిదండ్రుల సహకారం అవసరమని, పేర్కొన్నారు, మొదట చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు అనంతరము తల్లిదండ్రులకు విద్యార్థులకు వేరువేరుగా ఆటలపోటీలు నిర్వహించి బహుమ తులు అందించారు విద్యార్థిని,విద్యార్థుల నృత్యా లు అలరించాయి ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# నేరేడుచర్లలోబిజెపి విజయోత్సవం

నేరేడుచర్ల నవంబర్ 14 ప్రభాతవార్త

బీహార్ అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్ డి ఏ కూటమి అఖండ విజయం సాధించడం పట్ల నేరేడుచర్లలో శుక్రవారం సాయంత్రం విజయోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద బాణసంచా కాల్చారుఈకార్యక్రమం లో పట్టణ బిజెపి అధ్యక్షుడు కోణతం నాగిరెడ్డి జిల్లాకార్యవర్గసభ్యులు సంకలమద్ది. సత్యనారాయణ రెడ్డి,పార్ధన బోయిన విజయ్ బిజెపి నాయకులు బాల వెంకటేశ్వర్లు, తాళ్ల.నరేందర్ రెడ్డి, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కొప్పుల.రామ్ రెడ్డి, ఉరిమ్మెల.రామూర్తి,అంబటి,నాగేశ్వరావు,చెరుకు రాము,దేవిరెడ్డి నాగిరెడ్డి,చంచల.కిరణ్,బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మెట్టు మధు సూదన్ రెడ్డి,కొప్పుల.అచ్చి రెడ్డి,నందిపాటి హిందూజ,పుల్లెంల.సతీష్,అంబటి



లెనిన్, బుస్సా.విమల,చేపూరికృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# బీసీ ఆక్రోశసభను జయప్రదం చేయండి



నేరేడుచర్ల నవంబర్ 14 ప్రభాతవార్త

ఈనెల 15న కామారెడ్డి లో జరిగేబీసీ ఆక్రోశ సభ ను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ధర్మ సమాజ పార్టీ నాయకులు ఆవిరేండ్ల నాగేంద్రబాబు బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య బీసీ నాయకులు గుర్రం మార్కండేయ చిలకరాజు శ్రీను, పిల్లలమర్రి పుల్లారావు ఎర్ర మాద చంద్రమోళి కొమర్రాజు వెంకట్ లు కోరారు శుక్రవారం నేరేడుచర్ల లో బీసీ ఆక్రోశ సభ కరపత్రాలు విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా బిజెపి చేస్తున్న మోసాన్ని బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ వైఖరిని నిరసిస్తూ ఈ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర శాసనసభలో బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ఇవ్వాలని బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అ బిల్లును ఆమోదించకుండా అడ్డుపడి బీసీలను నిలువునా మోసం చేసిందని అందుకు నిరసనగా జరిగే ఈ సభా కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా బీసీ సోదరి సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో కాపర్తి శ్రీను, ముషం నరసింహ, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ కీత భద్రయ్య చంద్రమోళి బత్తిని శ్రీనివాస్ గౌడ్ గోపిశెట్టి సతీష్,వీరాచారి కొండా బాలకృష్ణ పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రానికి స్పీకర్ బహుకరణ

నేరేడుచర్ల నవంబర్ 14 ప్రభాతవార్త



బాలల దినోత్సవ సందర్భంగా నేరేడుచర్ల మండలంలోని పెంచికల్ దిన్న అంగన్వాడీ కేంద్రం 1 కు శుక్రవారం మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ అతని కుమారుడు లిఖిత్ సాయి స్పీకర్ ను అంగన్వాడి ఉపాధ్యాయులు సుగుణ కుమారికి అందజేశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

# ఎమ్ డి ఆర్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 14, (ప్రభాత వార్త :



హుజూర్ నగర్ పట్టణంలోని ఎం డి ఆర్ హైస్కూల్ లో శుక్రవారం బాలల దినోత్స వం వేడుకలను విద్యా ర్థులు, ఉపాధ్యాయులు ఎంతో చక్కగా నిర్వహించారు. భారత స్వతంత్ర తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ బాలల దినో త్స వం లో పాఠశా ల విద్యార్థులే ఉపాధ్యాయులు గా, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రు లు, కలె క్టర్,ఎస్పీ, జిల్లా, మండ ల విద్యాశాఖ అధికారులుగా రక రకాల రంగు రంగుల దుస్తుల ను ధరించి తమకు ఇచ్చిన పాత్ర లు అభినయించి ఆకట్టుకున్నా రు. ఈ సందర్భంగా ఎండి ఆర్ హై స్కూల్ చైర్మన్ మేరెడ్డి దామో దర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థు లు కేవలం చదువుకే పరిమితం కాకుండా రాష్ట్రంలో దేశంలో పరిపాలన విధానం, సమాజం లోని విభిన్నమైన అధికారుల పాలన తీరును, బాధ్యతలు తెలుసుకోవాలని, మంచి క్రమ శిక్షణతో చదివి తాము పోషించిన పాత్రను నిజ జీవితంలో సాధించేలా కృషి చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్ రెడ్డి ఉపా ధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నా రు.

## పుష్కర వార్షికోత్సవ వేడుకల ముగింపు పూజలు. .

*యాదగిరిగుట్ట, నవంబర్ 14, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి చెంతన గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం పరిధిలోని శ్రీ మణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరాశక్తి పీఠం లోటస్ టెంపుల్ 12వ, పుష్కర వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం ముగిసాయి. మూడు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్న పుష్కర వార్షికోత్సవ వేడుకలు వేలాదిమంది పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ముగింపు రోజు శుక్రవారం ఉదయం స్థాపితా దేవత పూజ అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలమూర్తికి పంచామృత నిజాభిషేకం శతకటాభిషేకం కార్యక్రమాలు శాస్త్ర బద్ధంగా, సాంప్రదాయబద్ధంగా అర్చకుల మంత్రోచ్చారణల మధ్య జరిగింది. అనంతరం రుద్ర హోమం చండీసప్తశతి హవనం పూజా కార్యక్రమాలు విశేషంగా జరిగాయి. హవన పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అనిత దంపతులు, లోటస్ టెంపుల్ అధ్యక్షులు బెజగం వెంకట నరసయ్య సువర్ణ దంపతులు, వర్తక వ్యాపార సంఘం అధ్యక్షులు గడ్డమీది మాధవులు గౌడ్ దంపతులు, తిపిరిశెట్టి కృష్ణమూర్తి దంపతులు పాల్గొన్నారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా బెజగం జగతయ్య కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురి ప్రముఖులకు శాలువాతో సత్కరించిన నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. సాయంత్రం మహాబలి నివేదన, మహా పూర్ణాహుతి కుంబాభిషేకం ధ్వజావరోహణం, పండిత సన్మానం కార్యక్రమాలు జరిగాయి. మూడు రోజులపాటు జరిగిన 12వ, ఆలయ వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన దాతలు పాల్గొన్న ప్రముఖులకు భక్తజనులందరికీ అర్చకులకు నిర్వాహకులకు సిబ్బందికి ఆలయ పక్షాన ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకట నరసయ్య, కోశాధికారి బచ్చు చందేశ్వర్, కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బెజగం శివకుమార్, ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శి లు భూపతి రాజకుమార్, రావూరి వెంకటేశ్వర్లు, కుంచకూరి మురళి, తిపిరి శెట్టి కృష్ణమూర్తి, యాదగిరిగుట్ట పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు వార్షికోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో పూలమాలలు విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు. ఆలయ సృష్టికర్త పులిగిల్ల బాలరాజు గుప్త ఆశయ సాధనలో భాగంగా ఆలయ మరింత అభివృద్ధికి దాతల సహకారంతో కృషి చేస్తామని పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. మూడు రోజుల ఉత్సవాల వైదిక నిర్వహణ పాలకృతి సుధాకర్ గౌతమ శర్మ, గౌరీభట్ల శంకర శర్మ ల ఆధ్వర్యంలో జరిగింది.

## నిరుద్యోగ సమస్యలపై సిపిఐ పోరాటాలు



*రాజాపేట, నవంబర్ 14, ప్రభాతవార్త :*

కార్మిక కర్షక విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సిపిఐ పోరాటాలు చేస్తున్నదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. రాజాపేట మండల కౌన్సిల్ సమావేశం కౌన్సిల్ సభ్యులు పోచయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం లు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కన్పూర్ లో ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర బాగాన నిలబడి పోరాటం చేసింది అదేవిధంగా భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని 4వేల కమ్యూనిస్టుల బలిదానం తో 10 వేలఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర అని గుర్తు చేశారు ఈ దేశంలో ఎదుర్కొంటున్న కార్మిక కర్షక విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాటాలు చేస్తున్నదని అయన అన్నారు. సిపిఐ (100 సంవత్సరాల) శతజయంతి ఉత్సవాల ముగింపు బహిరంగ సభ డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహిస్తున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావ్నేశలో ఒగ్గు కరుణాకర్, దయ్యాల సిద్ధులు,ఎండి దస్తగిరి రచ్చ నర్సింలు, పండుగ పెద్దులు, వెంకటాపురం బాల్ నరసయ్య, గొల్లూరు రాములు, పండుగ కిష్టయ్య, జెడిపల్లి ఉప్పల్ రెడ్డి పాల్గొన్నారు.

## కుర్రారంలో బొడ్డు భాస్కర్ సాయం



*రాజాపేట, నవంబర్ 14, ప్రభాతవార్త*

రాజపేట మండలం కుర్రారం గ్రామంలో నల్ల ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం ఆ కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు బొడ్డు భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రేకులపల్లి మల్లారెడ్డి, జూకంటి బాలస్వామి,పెంటపర్తి రవీందర్ రెడ్డి, పాండవుల లింగయ్య, మేడి శ్రీనివాసులు, సోలిపురం గోపాల్ , వల్లూరి మహేందర్ గంపల ఆంజనేయులు, వల్లూరి యాదయ్య, మేడి మల్లయ్య, మేడి రామచందర్, ఎర్రగుంట సుదర్శన్ లు పాల్గొన్నారు

## రాజపేటలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



*రాజపేట, నవంబర్ 14, ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం చౌరస్తాలో బాణాసంచాలు కాల్చి సీట్ల పంపిణీ చేసుకున్నారు. హుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కూడా ఇదేవిధంగా ఉంటాయని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అన్నారు. కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్,మాడోత్ విఠల్ నాయక్, నమిల కేదారి గౌడ్, మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, గౌర బక్కయ్య, రాంగళ్ల శ్రీనివాస్ , రావుల హరిబాబు, పాండవుల బస్వరాజ్, నర్సట్టి కనకయ్య, రేగు సిద్దులు, తదితరులున్నారు.

## బీహార్ లో ఎన్డీఏ ఘనవిజయంతో బిజెపి సంబరాలు

*రాజాపేట, నవంబర్ 14, ప్రభాతవార్త :*



బిహార్ లో ఎన్ డి ఎ ఘనవిజయం సాధించినందుకు గాను శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ బాణాసంచాపేల్చి సీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ దేశం మొత్తం నరేంద్ర మోడీ నాయకత్వం కోరుకుంటుందని తెలంగాణలో కూడా రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలో రావాలని ఉగ్రవాదం నిర్మలించాలంటే కచ్చితంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో, దేశంలో అధికారంలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్,బూర్గు శేకర్ రెడ్డి,కాసోజు సంపత్, చిగుళ్ల బీరయ్య, అంకతి భాస్కర్, మార్క శివ,కాకల్లా నవీన్, ఐరేణి శ్రీధర్, రాజం నగేష్, డిద్ది సత్తయ్య,శ్రీహరి, భాను తదితరులు పాల్గొన్నారు.




## రాజపేటలో నెహ్రూ జయంతి వేడుకలు



*రాజాపేట, నవంబర్ 14 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలో నెహ్రూ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు నెహ్రూ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, నమిల కేదారి గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రేగు సిద్ధులు, పొట్ట బత్తిని భద్రయ్య, ఆడెపు లక్ష్మీ నారాయణ, పొట్టబత్తిని వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



*రాజాపేట, నవంబర్ 14, ప్రభాతవార్త :*

మండలంలోని సోమారం గ్రామంలో ఎస్ ఎస్ సఫల్ నిధులతో సిసి రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. జంగ యాదగిరి ఇంటి నుండి వేణు ఇంటి వరకు, బీటీ రోడ్డు నుండి జంగ బిక్షపతి ఇంటి వరకు ప్రారంభించారు. సుమారు 305 మీటర్ల గాను 11 లక్షల నిధులు మంజూరి అయ్యాయి. .ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఈ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మోనిక,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం జగన్మోహన్ రెడ్డి నాయకులు జంగ యాదగిరి,చిమ్మి సత్యనారాయణ, గుల్లన ఐలయ్య,గోడిశేల నరసింహులు చిమ్మి శ్రీకాంత్,పుప్పాల నర్సయ్య ,గొలుసుల యాకూబ్,గ్రామస్తులు జంగయ్య యాదగిరి,జంగ శ్రీను, పెరమండ్ల రాజు,పరశురాములు, బాలయ్య లు పాల్గొన్నారు.

## గురుకులంలో ఉచిత కంటి వైద్య శిబిరం..

*రాజాపేట, నవంబర్ 14, ప్రభాతవార్త :*



బాలల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో,స్మార్ట్ విజన్ హైదరాబాద్ సహకారంతో శుక్రవారం రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల, లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 485 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపాల్ పోతంశెట్టి సుధార్, రోటరీ క్లబ్ అధ్యక్షులు పలుగుల ఆగేశ్వర్,కార్యదర్శి తవిటి వెంకట్ నారాయణ, మాజీ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు,పాశం పండరినాథ్ పాల్గొన్నారు. వైద్య సిబ్బంది మహేందర్, రమేష్,సాయి కిరణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ.

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం శ అభినందనీయమని మండల విద్యాధికారి ఐ శాంతయ్య అన్నారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని దాత రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల కార్యదర్శి బన్నరి నర్సయ్య సహకారంతో ప్రాథమిక పాఠశాల తిరుమలగిరి యందు 45 మంది ప్రీ ప్రైమరీ



విద్యార్థులకు 12 వేల విలువచేసే యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగం సామాజిక కార్యక్రమాల కోసం వెచ్చించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు కష్టపడి చదవాలని, చదువుతోపాటు ఏదో ఒక కలలో నైపుణ్యం సాధించాలని, క్రమశిక్షణ, నైతిక విలువలు పాటించాలని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, చిన్నప్పుడు మంచి అలవాట్లు నేర్చుకుంటేనే పెద్దయ్యాక గొప్ప లక్ష్యాలను సాధించగలరని తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలగిరి ప్రాథమిక పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పన కోసం సంకేపల్లి విటల్ రెడ్డి 50 వేలు, కంచుగట్ల శ్రీశైలం10 వేలు, సారంగుల నర్సయ్య 5 వేలు విరాళాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె అశోక్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మండడి పద్మారెడ్డి, సిహెచ్ పుల్లయ్య, సిహెచ్ మల్లయ్య, వి నర్సయ్య, పి సత్యనారాయణ, ఎస్ సత్తిరెడ్డి, కె రాంరెడ్డి, కె కొమిరెల్లి, కె కృష్ణమాచారి, కే రాములు, బి అంజయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మహాగణపతికి ఇత్తడి తొడుగులతో అలంకరణ.

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త.

శ్రీ శ్రీ మహాగణపతి దేవాలయంలో ఈనెల 17 సోమవారం నాడు మహాగణపతి స్వామివారికి ఇత్తడి తొడుగు ఉడుత శివకుమార్ భవాని మరియు తల్లాడ వీర గంగాధర్ కమల వారి సహకారంతో ఇత్తడి తొడుగులను చేయించారు వాటిని సోమవారం ఉదయము 9 గంటలకు సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి అనంతరం ఈ తొడుగులను స్వామివారికి ఆవిష్కరించి స్వామి వారి అనుగ్రహం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ పూజారి కిరణ్ శర్మ తెలిపారు ఇట్టి అవకాశాన్ని తిరుమలగిరి పుర ప్రముఖులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఆలయంలో సంప్రదించడానికి 9885522536 నెంబరు కు ఫోన్ చేస్తే ఆలయ పూజారితో మాట్లాడవచ్చునని ఆయన తెలిపారు.

## ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలి చేయాలి.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్.

తిరుమలగిరి నవంబర్ 14 ప్రభాతవార్త

ఐకెపి, పిఏ సిఎస్ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని ఏలాంటి



తరుగులు లేకుండా కొనుగోలు చేసి రైతుల ధాన్యానికి బిల్లులు అలాగే బోనస్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నోటికాడికి వచ్చిన సమయంలో తుపాన్ తో రైతులు చాలా నష్టపోయారని చెప్పారు. తుఫానతో నష్టపోయిన రైతులకు వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ఆధారంగా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతును రాజును చేస్తామని మాయ మాటలు చెప్పడం కాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతులకు నిధులు కేటాయించి ఆదుకోవాలని పేర్కొన్నారు 2014లో ఎన్నికల సందర్భంగా బిజెపి ఇచ్చిన హామీ మేరకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సబ్సిడీ ద్వారా రైతులకు ఎరువులు క్రిమిసంహారక మందులు సప్లై చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, కడెం లింగయ్య, చిత్తలూరు సోమయ్య, మిట్టపల్లి లక్ష్మి ృ,వనం సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు తవ్వారు.. పూడ్చడం మరిచారు

మోతె..నవంబర్ 14ప్రభాత వార్త..

గత 2 నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు మోతె మండల పరిధిలోని కాసిగూడెం గ్రామంలో ఇళ్లలోకి వరద నీరు చేరింది. నీరు బయటకు వెళ్లేందుకు వేరే దారి లేక ఇళ్ల పక్కన ఉన్న సిరికొండరావిపహాడ్ గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డును తహసీల్దార్, సిరికొండ పంచాయతీ కార్యదర్శి తవ్వించి వరద నీటిని కాల్వ ద్వారా పొలాల్లోకి పంపించారు. తవ్విన రోడ్డును ప్రస్తుతం పూడ్చకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి తవ్విన రోడ్డును పూడ్చించాలని, వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.



## సూర్యాపేట వార్త

## నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు..

నూతనకల్.. నవంబర్ 14 ప్రభాతవార్త..

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి రేపటి భావి భారత పౌరులపైనే ఆధారపడి ఉందని అన్నారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు, వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రత్యేకించి ఎర్ర పహాడ్ లోని స్నేహ యూత్ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయం-అర్వపల్లిలో కాంగ్రెస్ సంబరాలు

జాజిరెడ్డిగూడెం నవంబర్ 14 (ప్రభాత వార్త)

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో అర్వపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సవాలు నిర్వహించారు. కార్యకర్తలు భాణాసంచాలు పేలుస్తూ హర్షాతిరేకంతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, మాజీ శ్రీగిరి కొర్రపిడత అవిలయ్య, మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య, భైరబోయిన మహారాజ్, మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, తాటిపాముల జలెందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జట్టి కర్ణాకర్, నల్లగుంట్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని మనోహార్ ముదిరాజ్, కోటి ప్రసాద్, వజ్జ వీరయ్య, కోమారి మల్లయ్య, దొరాపెల్లి మధు, కోమారి వీరయ్య, రింగు సత్యం, మంచాల రాము, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోమారి మహేష్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు కుంభం సతీష్, సంపత్, ఉపేందర్ తదితరులు పాల్గొని విజయాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.



## ఘనంగా బాలల దినోత్సవం

తుంగతుర్తి. నవంబర్ 14. ప్రభాతవా

ఏలాంటి కల్మషం లేని మనసులు చిన్నారులకే సొంతమని, మంచి ఆలోచనలు పెంపొందించేలా బాలల చుట్టూ ఆరోగ్యకర వాతావరణ ఉండాలని ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ అన్నారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ బాలల దినోత్సవం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల స్థాయి నుంచి బాలలకు మనోవికాసం కలిగేలా స్వేచ్ఛాయుతమైన అహ్లాదకరమైన పరిస్థితులు తీసుకురావాలని అన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం మనందరి బాధ్యత అని, మన దేశ సంస్కృతి సంప్రదాయాల విలువలు తెలియ చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అప్పుడే భవిష్యత్తులో పౌరులు సామాజిక బాధ్యత కలిగిన వారై దేశభక్తి పూరితంగా మనోనిభరంగా ఉంటారన్నారు. అలాగే మండల కేంద్రంలోని డిఆర్ఆర్ఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల పాటల పోటీలు



నిర్వహించారు. వెంపటి పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మల బోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, మాలోతు కృష్ణ, శీలోజు రమాదేవి, అబ్బగాని మంజుల, వర్దెల్లి శ్రీహరి, వర్దెల్లి శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

గరిడేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :
సమాజంలో క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో టిబి ఏసిఎఫ్ క్యాంపు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేవ్యాధిపట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు. క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించి సరైన మందులు వాడితే వ్యాధి తగ్గిపోతుందన్నారు. ప్రధానంగా రెండు వారాల నుంచి దగ్గు, దగ్గినప్పుడు రక్తంలో చారికలు పడటం, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా తెమ్మడ పరీక్ష చేయించుకోవాలని కోరారు. క్షయ వ్యాధి పట్ల భయపడాల్సిన అవసరం లేదని, పూర్తిస్థాయిలో వ్యాధిని తగ్గించే మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ వ్యాధి పట్ల నిరక్ష్యంగా ఉంటే ప్రమాదకరంగా మారుతుందని, ముందుగానే గుర్తించి వైద్యుల సమక్షంలో మందులు వాడినట్లయితే వ్యాధి నిర్మూలన సాధ్యపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్ అంజయ్య గౌడ్, ఏ ఎన్ ఎం లు కవిత, అంజలి, వెంకన్న, ఆశ కార్యకర్తలు ఉమా, వెంకటమ్మ, అంజమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి లో ఈనెల 18న మహా పడిపూజ



గరిడేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :
మండల కేంద్రమైన గరిడేపల్లి లోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 18న పంబ ఆరట్టు మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ శుక్రవారం తెలిపింది. దీనికి సంబంధించిన పోస్టర్లను దేవాలయంలో అయ్యప్ప స్వాములు విడుదల చేశారు. గ్రామస్తుల సహకారంతో దేవాలయ కమిటీ అధ్యక్షులు వీరమల్ల గురు స్వామి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ చేతులు మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమములు, స్వామి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా సహకార సంఘం వారోత్సవాలు



గరిడేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :
మండలంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో 72వ సహకార సంఘం వారోత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సహకార సంఘాల కార్యాలయాల వద్ద సంఘం చైర్మన్ లు, సంబంధిత అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల అభివృద్ధి కోసం ఏర్పడ్డాయని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని సంఘం చైర్మన్లు పేర్కొన్నారు. సంఘాల ద్వారా దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలను అందించి రైతులకు చేయూతనిస్తున్నాయని తెలిపారు. సంఘాల పరిధిలో రైతులు సభ్యులుగా ఉండటమే కాకుండా సంఘాల ద్వారా పంటలకు అవసరమైన ఎరువులను, మందులను ఇతర మందులను సబ్సిడీపై ప్రభుత్వం ద్వారా పొందే అవకాశం ఏర్పడిందన్నారు. రైతు సహకార సంఘాలను సద్వినియోగం చేసుకొని వాటి అభివృద్ధి కోసం రైతులు మరింత సహకారాన్ని అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో కీతవారిగూడెం, సర్వారం, పొనుగోడు, గడ్డిపల్లి సహకార సంఘాల చైర్మన్లు జుట్టుకొండ సత్యనారాయణ, పెండెం ముత్యాల గౌడ్, గంట సుధాకర్ రెడ్డి, పొనుగోడు అసిస్టెంట్ రిజిస్టర్ కమల, సంఘాల సీఈవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



..హాలియా (నాగార్జునసాగర్)ప్రభాత వార్త నవంబర్ 14
స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలలో బాలలదినోత్సవ వేడుకల శుక్రవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు సాంస్కృతిక, వక్తృత్వ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించే విధంగా పాఠశాలలో ప్రతినెల క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత తెలిపారు ఈ కార్యక్రమంలో సిస్టర్ మధీన, సిస్టర్ శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల్లో విజయం మోడీ పాలనపై అపార విశ్వాసానికి నిదర్శనం

నేరేడుచర్ల నవంబర్ 14 ప్రభాతవార్త
బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై ప్రజలకు గల అపార విశ్వాసానికి నిదర్శనమని జిల్లా బిజెపి అధ్యక్షురాలు జిల్లా బిజెపి అధ్యక్షురాలు వల్లా శ్రీలత రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, నితీష్ కుమార్ నాయకత్వంలోని బీహార్ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు మరో విశ్వాస ముద్ర వేశారని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉద్యోగాలు, విద్యారంగం పురోగతి, అన్ని వర్గాల సంక్షేమం, ముఖ్యంగా శాంతి భద్రతల పరిరక్షణ వీటి కారణంగానే బీహార్ ప్రజలు ఎన్డీయేను తిరిగి ఎన్నుకున్నారని తెలిపారుయాభై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశ రక్షణ, ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధిని పాడుచేసి, లక్షల కోట్ల దోపిడీకి కారణమై ఇప్పటికీ వ్యవస్థలపైనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారుగత సంవత్సరం కాలంలో ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాల్లో వరుస విజయాలు సాధించడం బీజేపీఎన్డీయేకు దేశ ప్రజలు అందిస్తున్న అభివృద్ధి మద్దతుకు స్పష్టమైన సూచిక అని పేర్కొన్నారు, ఎన్డీఏ ను గెలిపించిన బీహార్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

## కాకతీయ కమ్మ సంఘం కార్తీక వన సమారాధన



హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త :
హుజూర్ నగర్ కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీక వన భోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. పట్టణంలో ని లక్కవరం రోడ్ లో ఉన్న కోట లక్ష్మీ నరసింహారావు తోటలో నిర్వహించిన ఈ కార్యక్ర మం లో ముందుగా మహిళలు గణపతి, శివ పార్వతులతో పాటు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఆటల పోటీ లు , మహిళలకు ప్రత్యేక సాంస్కృతిక, వినోద కార్యక్రమా లు జరిపారు. పలు కార్యక్రమా ల్లో ప్రతిభ కనపరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు నిర్వాహకులు అందజేశారు. అలాగే పలు రంగాల్లో సేవలంది స్తున్న నాయకులు కోట సూర్యా ప్రకాశ రావు, అట్లూరి హరిబాబు, డాక్టర్ రావూరి శివ ప్రసాద్, డాక్ట ర్ సునీల్ లను కమ్మ సంఘం నిర్వాహకులు ఘనంగా సన్మా నించారు అనంతరం సామూ హిక వనభోజన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమము లో అట్లూరి మంజుల, కోటా లక్ష్మి నర్సింహారావు, కోట హరిప్రసాద్ శాఖమూరి రవి, చిరుమామిళ్ల సుధీర్, పొను గుపాటి వెంకటేశ్వరావు, వల్లం శెట్ల మట్టపల్లి రావు బాలకృష్ణ , పొనుగుపాటి అశోక్, చిన్నం సురే ష్, చిన్నం శ్రీనివాస్, పెందుర్తి భాస్కర్, దనాల ప్రసాద్ మహి ళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ సంబరాలు

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 14:



జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజార్టీతో గెలుపొందడంతో అనుముల మండలంలో మాజీ యూత్ అధ్యక్షుడు గౌని రాజ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో హాలియా మున్సి పాలిటీ కేంద్రంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లోని ఇందిరాగాంధీకి పూలమాలవేసి, స్వీట్స్ పంచి , బాణసంచా పేల్చి కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ప్రచారం నిర్వహించిన డివిజన్లో అత్యధిక మెజార్టీ రావడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో హాలియా టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మిట్టపల్లి వాసులు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజాహర్ మోహినిద్దీన్, ఎస్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, తక్కెలపల్లి సైదులు, నకిరేకంటి సైదులు మాదిగ, కరెడ్ల నరసింహా, రంజిత్, నాగేష్, గోవర్ధన్, తోడేందుల రాజా శేఖర్, జంపాల అరవింద్,లింగాల మహేష్, వెంకటయ్య, శేఖర్, విగ్నేష్, లింగారెడ్డి, కోటేష్, హరి,బాలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కిడ్స్ పాఠశాలలో బాలల దినోత్సవం



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 14:
హాలియా న్యూకిడ్స్ పాఠశాలలో శుక్రవారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మనది రవీందర్ యాదవ్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ ద్వేష స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న తో పాటు దేశ ప్రధానమంత్రిగా ఈ దేశ అభ్యున్నతి కోసం వెన్నెలేని కృషి చేశాడని తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ ఆశయ సాధన కోసం మనమంతా పునర్ అంకితం కావలసిన అవసరం ఉందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు తీర్మానం అవుతుందని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనాది శ్రీలత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటినుంచి చేప పిల్లల పంపిణీ షురూ.

.. హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త నవంబర్ 14



2025 26 సంవత్సరానికి సంబంధించిరాష్ట్ర ప్రభుత్వం పూర్తి రాయితీతో అందజేస్తున్న చేప పిల్లలనునాగార్జునసాగర్ రిజర్వాయర్లో వొదిలే కార్యక్రమాన్ని నేటి నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. రాజారాం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 11 గంటలకు స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## ఘనంగా శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు

మేళ్ళచెర్వు నవంబర్ 14 ప్రభాత వా
స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో శుక్రవారం కార్తీక మాసోత్సవంలో శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్ధనలు గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజన లు, ఆకాశదీపోత్సవములు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ చేశారు.

## జూబ్లీహిల్స్ విజయం ప్రజాపాలనకు నిదర్శనం




యాదగిరిగుట్ట, నవంబర్ 14,ప్రభాతావార్త:

తెలంగాణ రాష్ట్రము జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న సంబరాలు జరుపుకున్నారు. బీర్ల ఐల్లయ్య ఈ సంబరాల్లో బ్యాండ్ వాయించి , టపాకాయలు కాల్చారు. ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాల్లో పాల్గొన్నారు. బీర్ల ఐల్లయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్ విజయం అనేది ప్రజాపాలనకు నిదర్శనమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో 23నెలల్లు చేసిన అభివృద్ధి పనులు, అయన ఇచ్చినటువంటి హామీలు ప్రజలకు అందాయి గనుకే వారు ఈ తీర్పు ఇచ్చారు. త్వరలో జరగబోయే స్థానిక ఎలెక్షన్స్ లో కూడా కాంగ్రెస్ పార్టీ దే గెలుపు అన్నారు. ఈ గెలుపు ప్రజలు ఆలోచించుకొని ఓట్లు వేశారు, ఎందుకంటె రేవంత్ రెడ్డి పాలననలో మహిళలకు, రైతులకు, పేదలకు పెద్ద పిట్టా వేశారు, అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. ఈ విజయాని తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవాలని ఆయన అన్నారు,

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



.యాదగిరిగుట్ట, నవంబర్ 14,ప్రభాతవార్త:

బాలల దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో స్కోప్ స్వచ్ఛంద సంస్థ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ర్యాలీ తీయడం జరిగింది. భారతదేశం అంతట యాక్సెస్ టు జస్టిస్ ప్రాజెక్ట్ 450 జిల్లాల పైన పనిచేస్తుంది . యాక్సిస్ టు జస్టిస్ ప్రాజెక్ట్ వారు బాల్యవివాహాలు నిర్మూలన కోసం భారతదేశమంతట 100 రోజులు క్యాంపెనింగ్ చేపట్టారు. అందులో భాగంగానే శుక్రవారం యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో పాఠశాల విద్యార్థులతో గ్రామ ప్రజలకు అర్థమయ్యే విధంగా బాల్య వివాహాలు వద్దు, చేయొద్దు, మేము చేసుకోము అని నినాదాలతో ర్యాలీ తీయడం జరిగింది. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,గవ్వల రాములు ,స్కోప్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి. సోమనరసయ్య, చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ దశరథ, గ్రామ సెక్రెటరీ , అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్ ఏఎన్ఎం, యాదగిరిగుట్ట మండల కోఆర్డినేటర్ కౌడే అశ్విని, మహిపాల్, వెంకటేష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొనారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్లు అందజేసిన ఎస్సై

తుర్కపల్లి, నవంబర్ 14 ప్రభాతవా




త్తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని ఆదరణ చిల్డ్రన్స్ హోమ్స్ లో బాలల దినోత్సవం సందర్భంగా ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్ విద్యార్థులతో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేశారు పిల్లలు బాగా చదువుకొని సమాజంలో మంచి పేరు మంచి స్థాయిలో ఉండేలా భావి భవిష్యత్తుకు అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గుగులోతు రవి, షేక్ మీరా హుస్సేన్, చేతరాజు శ్రీను, నరసింహులు,, విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



త్తుర్కపల్లి నవంబర్ 14 ప్రభాతవా

త్తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులందరూ పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ రకాల వేషధారణలో విద్యార్థులు అందరినీ అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్స్ దశరథ గౌడ్ మాట్లాడుతూ నెహ్రూ ఆశయాలను ముందుకు తీసుకుపోయే బాధ్యత బాలల మీద ఉందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ, ఉపాధ్యాయులు లావణ్య, శైలజ, రాజేశ్వరి, కల్పన, శిరీష, రామలీల, స్వీటీ రెడ్డి, సబిత, నవనిత, విద్యార్థులు పాల్గొన్నారుమోడల్ స్కూల్లో....... తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ ,మహేష్, రోజా రమణి ,నవీన్, సునీత, సత్య సిద్ధాంతిని, సరిత, భవాని, కార్తీక్, చంద్రారెడ్డి ,మధు, అరవింద్, శివరంజని, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



తుర్కపల్లి, నవంబర్ 14 ప్రభాతవా

ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు శుక్రవారం తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామంలోని పిఎసిఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సొసైటీలు ఐకెపి సెంటర్లను ప్రారంభించి ఇప్పటికీ వరి ధాన్యం కొనుగోలు నత్తనడకన నడుస్తున్నాయని వెంటనే వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, తలారి మాతయ్య, గుండెబోయిన వెంకటేశం, సిల్వేరు పెంటయ్య, జేరుపోతుల కరుణాకర్, కోట నాగరాజు, రైతులు గుండెబోయిన బాల మల్లయ్య, భూక్య బాలు, భూక్య లక్ష్మీ ్మ, భూక్య సాయి, పాల్గొన్నారు

## జీవన సాఫల్య పురస్కారం అందుకున్న డా. రచ్చ యాదగిరి.

యాదగిరిగుట్ట, నవంబర్ 14,ప్రభాతవార్త:

రవీంద్ర భారతి లో జరిగిన 15వ తెలుగు సాహిత్య కళా పీఠం వార్షికోత్సవం సందర్భంగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ పాత్రికేయులు ఎస్ వెంకటనారాయణ, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, ఏనుగుల నర్సింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక సంచాలకుల చేతుల మీదుగా డాక్టర్. రచ్చ యాదగిరి కి జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఆధ్యాత్మికంగా వైద్యరంగంలో కవి గా, రచయితగా విశేషాసేవలకుగాను అవార్డు అందజేశారు తెలుగు సాహిత్య కళా పీఠం కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ చిక్కా దేవదాసు, అధ్యక్షులు ఈటల సమ్మన్న, సి హెచ్ రవి కిరణ్, పట్టాల అశోక్ తదితరులు పాల్గొని మెమెంటు తో దృశ్యాలువాలతో రచ్చ యాదగిరి, లక్ష్మీ ్మ బాయి దంపతులకు ఘన సన్మానం చేశారు. రచ్చ యాదగిరి మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి పురస్కారం లభించడం చాలా సంతోషంగా ఉందని, సమాజంపై మరింత బాధ్యత పెంచిందని నన్ను గుర్తించి ఈ పురస్కారం ఇచ్చిన తెలుగు సాహిత్య కళా పీఠానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపల్ల సత్తిరెడ్డి, కుర్మిల్ల నరసింహగౌడ్, బైసా దేవదాస, వేలూరు రామారావు, నల్ల ఉపేందర్, తడక యాదగిరి, పుట్టా పాండు రంగయ్య, తుమ్మా సత్యనారాయణ, చిక్కా శంకర్, బతుకమ్మ రాజశేఖర్, రచ్చ అంజయ్య, వంగరి చంద్రకళ, రచ్చ సురేష్, రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్



రాజాపేట, నవంబర్ 14, ప్రభాతవార్త

: రాజాపేట మండలం జాల గ్రామంలోని సెయింట్ జకారియా హైస్కూల్లో శుక్రవారం చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ వేషధారణలలో అలరించారు. దేశాభివృద్ధికి విద్యార్థిని, విద్యార్థులు మూలమని స్కూల్ కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి అన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా ఏర్పాటు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పేది క్రమశిక్షణతో పాటించాలన్నారు. ఈ చిల్డ్రన్స్ డే లాగానే విద్యార్థుల భవిష్యత్తు ప్రతిరోజు సంతోషంగా ఆనందంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. చిల్డ్రన్స్ డే సందర్భంగ ఏర్పాటు చేసిన గేమ్స్, ఎస్సే రైటింగ్, స్పీచ్ ,సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ మన్నే వినయ్ కుమార్, ఉపాధ్యాయులు భగత్ సింగ్ యాకూబ్ నాగేందర్ రెడ్డి నాగేశ్వర్ అశోక్ శ్రీనివాసులు కృష్ణాబాయి కళ్యాణి శైలజ పల్లవి సౌజన్య రమ్య శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనం గా బాలల దినోత్సవ వేడుకలు.



..ఆలేరు, నవంబర్ 14,ప్రభాతవా

ఆలేరు మండలం: మందనపల్లి గ్రామం లో ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ ఎర్ర లక్ష్మీ ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విద్యార్థులకు ఆనందభరిత వాతావరణంలో విద్యను అందించాలని, పిల్లలకు స్వేచ్ఛతో కూడిన బాల్యాన్ని కల్పించడం తల్లిదండ్రులుఉపాధ్యాయుల బాధ్యత అని తెలిపారు. జిల్లా స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించిన విద్యార్థులకు పద్మశ్రీ సుదర్శన్ స్వయంగా తన సొంత ఖర్చుతో స్కూల్ బ్యాగులను అందించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎండి సయ్యద్, ఉపాధ్యాయులు యం. అఖిల, డి. భబిత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి. సరిత, అంగన్వాడీ టీచర్ రాజమణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బొందుగుల లో పంట దిగుబడి ప్రయోగాలు

రాజాపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:



రాజపేట మండలం బొందుగుల గ్రామంలో సర్వేనెంబర్ 229, 458 లలో వానాకాలం వరి పంట దిగుబడి పంట కోత ప్రయోగాలు శుక్రవారం నిర్వహించారు. ఇట్టి పంటకోత ప్రయోగంలో 5 మీటర్ల వెడల్పు, 5 మీటర్ల పొడవులో వరి పంట కోత ప్రయోగం నిర్వహించగా 7 కిలోల 265 గ్రాముల దిగుబడి, 8 కిలోల 366 గ్రాముల దిగుబడి వచ్చినట్లు ఏఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. వానాకాలం వరి దిగుబడి అంచనాలను రూపొందించడానికి ఇట్టి పంట కోత ప్రయోగాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ శాంపిల్ సర్వే సంస్థ నుండి సీనియర్ గణాంక అధికారి రాంబాబు , మండల గణాంక అధికారి శ్రీకాంత్ రెడ్డి, రైతు పయ్యావుల రాజశేఖర్, నారెడ్డి రాజమహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఈ కేవైసీ ఉంటేనే ఉపాధి

**బోగస్ హాజరు చెక్ నకిలీ మస్టర్లకు కేంద్రం అడ్డుకట్ట**
**అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు**
**శరవేగం.తో కూలీల వివరాలు నమోదు**
**రాష్ట్రస్థాయిలో యాదాద్రి జిల్లా ఐదో స్థానం**
**సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారుల కసరత్తు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం దృఢంగా ముందుకు సాగుతుంది. ఇకపై ప్రతి కూలీకి ఉపాధి లభించాలంటే తప్పనిసరిగా కేవైసీ నమోదు ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టగా, నకిలీ మస్టర్లతో బోగస్ హాజరులు నమోదు చేసే ఘటనలకు చెక్ పడనుంది.జిల్లాలోని అన్ని మండలాల్లో ఉపాధి హామీ కూలీల వివరాలను డిజిటల్ రీతిలో నమోదు చేసే కార్యక్రమం శరవేగంగా కొనసాగుతోంది. ప్రతి కూలీకి ఆధార్, బ్యాంక్ అకౌంట్ లింక్, మొబైల్ నంబర్ ఆధారంగా కేవైసీ పూర్తి చేయడం తప్పనిసరి అయింది.ఈ ఖాతా, మొబైల్ నంబర్‌తో కలిపి రియల్ టైమ్‌లో హాజరు నమోదు కానుంది.

శరవేగంగా కేవైసీ నమోదు..

యాదాద్రి భువనగిరి జిల్లా ఈ ప్రక్రియలో రాష్ట్రవ్యాప్తంగా ఐదో స్థానంలో నిలిచింది. జిల్లాలో మొత్తం 1లక్ష27వేల154 మంది యాక్టివ్ కార్మికుల్లో ఇప్పటివరకు సుమారు 1 లక్ష15వేల 71మందికి కేవైసీ పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. మిగతా కూలీల వివరాలు సేకరించడానికి ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలోకి వెళ్ళి ప్రతి పంచాయతీ స్థాయిలో కేవైసీ డ్రైవ్ నిర్వహిస్తున్నాయి. జిల్లాలో ఇప్పటివరకు 90.66 శాతం ఈ కేవైసీ నమోదు



అయినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారుల అధికారులు వెల్లడిస్తున్నాయి . యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల పరిధిలో 427 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇదిలా ఉంటే బొమ్మలరామారం మండలంలో యాక్టివ్ వర్కర్లు 58 57 ఉండగా ఈ కేవైసీ 5061 మంది నమోదు చేసుకున్నారు. అదే ఆత్మకూరు మండలంలో 7355 మంది యాక్టివ్ వర్కర్లు ఉండగా ఇప్పటివరకు 6466 మంది ,వలిగొండ మండలంలో 11 144 యాక్టివ్ కార్మికులు ఉండగా ఇప్పటివరకు 9838 మంది ఈకేవైసీ నమోదు చేసుకున్నారు. అదే తుర్కపల్లి మండలంలో 79 47 మంది యాక్టివ్ వర్కర్లు ఉండగా 7079 మంది ఈ కేవైసీ నమోదు చేసుకున్నారు. అడ్డగూడూరు మండలంలో 7151 మంది యాక్టివ్ వర్కర్లు ఉండగా అందులో 6424 మంది, రాజాపేట మండలంలో 8914 మంది యాక్టివ్ వర్కర్లు ఉండగా 8014 మంది, బీబీనగర్ మండలంలో 6208 మంది యాక్టివ్ వర్కర్లు ఉండగా 5589 మంది ,గుండాల మండలంలో 9795 మంది యాక్టివ్ వర్కర్లు ఉండగా 8886 మంది ,ఆలేరు మండలంలో 4353 మంది ఆక్టివ్ కార్మికులు ఉండగా అందులో 3954 మంది ,చౌటుప్పల్ మండలంలో 7655 మంది యాక్టివ్ ఆర్గనలకు ఉండగా 6924 మంది, మోటకొండూరు మండలంలో 54 67 మంది ఆక్టివ్ కార్మికులు ఉండగా అందులో 4954 మంది ,భువనగిరి మండలంలో 92 95 మంది యాక్టివ్ కార్మికులు ఉండగా అందులో 8509 మంది, మోత్కూరు మండలంలో 3869 మంది ఆక్టివ్ కార్మికులు ఉండగా 3545 మంది, పోచంపల్లి మండలంలో 5709 మంది ఆక్టివ్ కార్మికులు ఉండగా అందులో 52 44 మంది, యాదగిరిగుట్ట మండలంలో 5796 మంది యాక్టివ్ కార్మికులండగా అందులో 5336 మంది, సంస్థాన్ నారాయణపురం మండలంలో 1205 8 మంది యాక్టివ్ కార్మికులు ఉండగా అందులో 11214 మంది, రామన్నపేట మండలంలో 8579 మంది ఆక్టివ్ కార్మికులు ఉండగా అందులో 8011 మంది చొప్పున ఈ కేవైసీ నమోదు చేసుకున్నారు.

ప్రక్రియలో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలో నిలిచింది. కూలీల బయోమెట్రిక్ నమోదు, ఫొటో ధృవీకరణతో పాటు, రోజువారీ హాజరు ఆన్లైన్ సిస్టమ్‌లో నమోదు చేయడం వల్ల బోగస్ మస్టర్లు సృష్టించే అవకాశం లేకుండా పోతోందని అధికారులు తెలిపారు. ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు అయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారు ., ఏదైనా అక్రమం చోటు చేసుకోకుండా కూలీలకు న్యాయం జరిగేలా పర్యవేక్షణ బలోపేతం చేస్తున్నా రు.ప్రస్తుతం గ్రామ పంచాయతీల స్థాయిలో సాంకేతిక సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీల కేవైసీ పూర్తి చేసేందుకు రాత్రింబవళ్ళు శ్రమిస్తున్నారు. త్వరలో 100 శాతం నమోదు పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు.

నకిలీ మస్టర్లకు చెక్...

ఇప్పటివరకు పలు ప్రాంతాల్లో ఒకే కూలీ పేరుతో మస్టర్లలో బహుళ హాజరు చూపడం, లేకపోతే పని చేయకుండానే హాజరు నమోదు చేయడం వంటి అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. గ్రామస్థాయిలో కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది సన్నిహితులు ఈ విధమైన అక్రమాలకు పాల్పడ్డారని ఆడిట్ నివేదికలు సూచిస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం ఈ దుర్వినియోగాలను అరికట్టేందుకు బయోమెట్రిక్ హాజరు సిస్టమ్ , ఆన్‌లైన్ మస్టర్ రోల్స్ ను తప్పనిసరి చేసింది. ఇకపై కూలీల ఫొటో, ఆధార్, బ్యాంక్



**డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్..**

ప్రతి కూలీకి క్యూ ఆర్ కోడ్ ఆధారిత వర్క్ ఐడి కేటాయించడం ద్వారా పనుల హాజరును డిజిటల్‌గా మానిటర్ చేస్తున్నారు. ఒక కూలీ ఒకే రోజు ఒక పని స్థలంలో మాత్రమే హాజరు నమోదు చేసుకునే విధంగా సాంకేతిక పరిమితులు అమలు చేస్తున్నారు. దీంతో బోగస్ హాజరు, తప్పుడు మస్టర్ రోల్స్‌కు పూర్తిగా అడ్డుకట్ట పడనుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

**సమర్థవంతంగా కూలీల వివరాలు నమోదు చేస్తున్నాం...**
**జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి నాగిరెడ్డి..**

ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈకేవై సి లో కూలీల వివరాలను సమర్ధవంతంగా నమోదు చేయడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి .నాగిరెడ్డి తెలిపారు.,ప్రతి కూలీకి సముచిత వేతనం అందేలా, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా సాంకేతిక పద్ధతులను వినియోగిస్తున్నాం. కేవైసీ పూర్తి చేసిన కూలీలకే కొత్త పనులు కేటాయిస్తాం. ఈ ప్రక్రియతో పథకం పారదర్శకత మరింత పెరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 90.64 శాతం ఈ కేవైసీ నమోదు చేయడం జరిగిందని ఆయన వివరించారు.

## భూ నిర్వాసితులకు నష్టపరిహారం విడుదల

**జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి యాదాద్రి**

*భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన రైతులకు, ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరిహారం నిధులను విడుదల చేసినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



ఆర్‌ఆర్‌ఆర్ కింద భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఇచ్చిన [illegible] నష్టపరిహారం మొత్తాలను పారదర్శకంగా విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామవారీగా సంబంధించిన లబ్ధిదారుల వివరాలను క్రింది విధంగా ప్రకటిస్తున్నామని తెలిపారు. గ్రామాల వారీగా విడుదల చేసిన నష్టపరిహారం వివరాలు అదనపు రెవిన్యూ కలెక్టర్ విడుదల చేశారు .యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంభూమి కోల్పోయిన 12 మందికి మొత్తం రూ.69,55,534.60 ,తుర్కపల్లి మండలం దత్తయ్యపల్లి గ్రామంలో15 మంది లబ్ధిదారులకు రూ.30,86,170.28 చొప్పున నష్టపరిహారం డబ్బులను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు.తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో5 మందికి రూ.13,66,092.00 ,తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో 6 మందికి రూ.32,20,179.31,తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో11 మంది లబ్ధిదారులకు రూ.57,69,780.60 చొప్పుజిల్లా మొత్తంగా ఆర్ ఆర్ ఆర్ కారణంగా భూములు కోల్పోయిన 49 మంది అర్హులకు కలిపి రూ.2,03,97,756 ల ను నష్టపరిహారం ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.ప్రభుత్వం ప్రతి ప్రభావిత కుటుంబానికి హక్కుల ప్రకారం నష్టపరిహారం అందించడంలో పూర్తిస్థాయి పారదర్శకత పాటిస్తున్నామని, మిగతా అర్హుల కేసులు కూడా పరిశీలనలో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం జరుగుతోందన్నారు.

## వార్తా ప్రభావంఅక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**ఇద్దరు సీసీలకు మెమోలు జారీ**

**జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి .నాగిరెడ్డియాదాద్రి**

*భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో అక్రమాలకు పాల్పడే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షి ంచకుండా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం వార్తలో ఖి ఆగని అక్రమ దందా ఖిఅనే శీర్షికతో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి ఆయన స్పందించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో పర్యవేక్షణ లోపించినట్లు స్పష్టంగా కనిపిస్తున్న పోచంపల్లి మండలంలోని సిసి మల్లేశం కు,బొమ్మలరామారం మండలంలో పనిచేసే సీసీ నర్సింగరావుల కు మెమోలు జారీ చేసినట్లు డిఆర్డిఏ పీడీ తెలిపారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తెస్తే ఇబ్బందులు సృష్టిస్తే బాధ్యులపై హెచ్చరించారు.ప్రభాతవార్త వెలుగు తెచ్చి న అవకతవకలపై శుక్రవారం సాయంత్రం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ప్రత్యేక టెలికాన్ఫెరెన్స్ నిర్వహించి కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు చోటు చేసుకున్న అందుకు బాధ్యులైన వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు .ఏపిఎంలు, సీసీలు నిరంతరం కొనుగోలు కేంద్రాలపై పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ,ఎక్కడ ఎటువంటి తప్పులు దొర్లిన చర్యలు తప్పవన్నారు. ధాన్యం బస్తాలను కొనుగోలు కేంద్రాల్లోనే ఉంచి మిల్లులకు ఎగుమతి చేసినట్లు ట్రక్ షీట్లు తయారు చేసిన వ్యవహారంపై విచారణ నివేదిక తెప్పించుకోవడం జరుగుతుందని పీడీ తెలిపారు .వార్తలో ప్రచురితమైన ప్రత్యేక కథనంపై జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ ఆదన పు కలెక్టర్ జి .వీరారెడ్డిలు ప్రత్యేక కోణంలో ఆరా తీసి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదే విషయంపై రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ ,విజిలెన్స్ శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల్లో చోటుచేసుకుంటున్న అవకతవకలపై దృష్టి సారించినట్లు తెలుస్తుంది.

## వైరా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన బాబురావు

*వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాతవార్త)*



ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో టెక్నికల్ డి ఈ గా పని చేస్తున్నైరా, విద్యుత్ శాఖ, డివిజనల్ ఇంజనీర్ (ఎఫ్ ఏ సి)గా బాధ్యతలు స్వీకరించిన. చిన్న బాబు రావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు, నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషి చేస్తాను అని తెలియపరిచినారు. ఇదే స్థానంలో పనిచేస్తు బి.శ్రీనివసరావు కొత్తగా ఏర్పడిన మధిర డివిజన్ కు బదిలీ అయినారు.అలాగే ఇంత వరకు సహకరించిన్న ప్రతి ఒక్కరు కు ధన్యవాదములు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎన్.రామారావు డి ఈ,ఖమ్మం,వైరా ఏ డి ఈ పి.కిరణ్ కుమార్, ఏ ఈ ఎస్ పి.సుందర్ కుమార్,, పి.వెంకట సాయి మరియు డివిజన్,అకౌంట్ స్టాఫ్, ఆఫీస్ స్టాప్ శుభాకాంక్షలు తెలియ పరిచ్చినారు.

## గరిడేపల్లి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినో త్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులుగురువుల పాత్రను పోషించి తోటి విద్యా ర్థులకు పాఠాలను బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట మల్ల పవన్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో స్వయం పాలన దినోత్స వం నిర్వహించా రు.విజేతలుగా నిలిచిన వారికి బహుమ తులను ప్రధానం చేశారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయు లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.విద్యార్థులు విద్యారంగంలో రాణించేందు కు



సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను పెం పొందించేందుకుగాను ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక దృష్టి సాధించాలని హెచ్ఎం పవన్ పిలుపుని చ్చారు.ప్రభుత్వం పాఠశాలకు ఉచిత వి ద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపా రు.విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ ద్వారా పాఠాలను బోధించాలని విద్యాశాఖ ఆదే శించడం జరిగిందని అన్నారు.ఇక పాఠ శాలలో కూడా డిజిటల్ బోధన చేపట్ట డం జరుగుతుందని తెలిపారు.ఏ ఏ పీ సి కమిటీ ద్వారా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నట్టు తెలిపారు. అదే విధంగా ఈసిఓ క్లబ్ ఏర్పాటు చేసి పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకాన్ని చేపట్టడం జరుగుతుందని వివరించారు.విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రుల ఎదుట ప్రదర్శించడం జరిగింది.వారి పిల్లల ప్రతి భ చూసి ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ దారావత్ రాంజీ,మండల యువజన కాంగ్రెస్ నాయకులు బోడ రాజే ష్,ధారావత్ సురేష్,ధారావత్ వీరన్న, గుగులోత్ గోపి, ప్రసాద్,మాజీ సర్పంచ్ బానోత్ మంగమ్మ,అంగనవాడి టీచర్లు జమున,బుజ్జి, పాఠశాల ఉపాధ్యాయులు జర్పుల దేవ సింగ్,శ్రీనివాస రావు తదిత రులు పాల్గొన్నారు.



## ఉద్ధవ్ నాయక్ తల్లిదండ్రులకు ఘన సత్కారం




*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

టీ.ఏ.సి.హైదరాబాద్ సభ్యులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావులలిత దంపతుల కుమారుడు చిరంజీవి ఉద్ధవ్ నాయక్ 20242025 విద్యా సంవత్స రంలో జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా ర్యాంక్ సా ధించి ట్రిబుల్ ఐ టీ వాడొదర గుజరాత్ రాష్టంలో ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో బి.టెక్ ఈసిఇ ఈ బ్రాంచ్ లో సీటు దక్కించుక న్న సంద ర్భంగా రేసోలెన్స్ విద్యాసంస్థ నిర్వహించి న "రేసోపేస్ట్ "కార్యక్రమంలో ఉత్తమ ప్రతి భ కనబరిచిన ఉత్తమ విద్యార్థి చిరంజీవి ఉద్ధవ్ నాయక్ తల్లి తండ్రులకు రేసో నేన్స్ సంస్థ డైరెక్టర్ పూర్ణచందర్ రావు నిర్వహణలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ యన్ వి రమణ చేతుల మీదుగా డాక్టర్ భట్టు నాగేశ్వరరావు లలితా దంపతులకు,ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న, జ్యోతి వెంకన్న దంపతులకు ఘన సత్కారం జరి గింది.ఈ కార్యక్రమంలో శాంతా బయోటెక్ ఫౌండర్ వరప్రసాద్ రెడ్డి,విజ్ఞాన్ గ్లోబల్ విద్య సంస్థ అధినేత డాక్టర్ రత్తయ్య, డిసిపి మాదాపూర్ రితి రాజ్,యం యం శ్రీలేఖ, సినీదర్శకులు అనిల్ రావుపూడి విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.కోలాహాలంగా జరిగిన కార్యక్రమంలో అద్భుతమైన ప్రద ర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఘన సత్కారమందుకున్న విఎన్ బ్రదర్స్ కుటుంబ సభ్యులు ఆనం దం వ్యక్తం చేశారు.రానున్న విద్యా సంవ త్స రంలో విద్యార్థులు మరింత ఉత్సా హం తో చదువుకోవాలని మంచి భవిష్యత్తు వైపు నడవాలని ఆకాంక్షి ంచారు.

## నేడు కామేపల్లి పీహెచ్సీలో మధుమేహ శిబిరం

*కామేపల్లి,నవంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం మధుమేహం పై ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ నెల్లూరి చందన శుక్రవారం తెలి పారు.శిబిరంలో పాల్గొన్న వారికి డయాబె టిస్ పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రజలు, సంబంధిత రోగులు ఈ శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

## బాలల దినోత్సవ వేడుకలు విజేతలకు బహుమతులు

*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

సీఎం తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయు డు బోడ మీట్య నాయక్ ఆధ్వర్యంలో శుక్ర వారం బాలల దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విజేతలకు హెచ్ఎం బహుమ తులు ప్రదానం చేశారు.విద్యార్థుల విద్యా రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.అనంతరం ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రు డుల తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించా రు.విద్యార్థుల ప్రగతిని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.సునీత, ఎం.మాధవి, బి.దివ్య పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ఆధ్వర్యంలో షుగర్ బీపీ పరీక్షలు

*వైరా పట్టణం నవంబర్ 14 (ప్రభాతవార్త)*

ప్రపంచ డయాబెటిక్ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించారు శుక్రవారం ఉదయం 6 గంటలకు వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా పర్మినెంట్ ప్రాజెక్టు ద్వారా నిర్మించిన కమ్యూనిటీ హాల్ గ్రంథాలయంలో 42 మంది మహిళలకు వృద్ధులకు షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ దారెల్లి పవిత్ర కుమారి మాట్లాడుతూ మధుమేహం వ్యాధి ఏ ఒక్క వయసుకు పరిమితం కాదని మంచి అలవాట్లు ద్వారా ఇది కంట్రోల్ అవుతుందని డయాబెటిస్ వ్యాధి కాదని ప్రజలందరూ సరైన అవగాహన ఉండాలని దీంతో జీవనశైలిలో మార్పులు పాటించాలని తెలిపారు ప్రతిరోజు మంచి అలవాట్లు వాకింగ్ ద్వారా బీపీని కూడా నియంత్రించవచ్చు అని ఆమె తెలిపారు సోమవారం గ్రామాల్లో లయన్స్ క్లబ్ వారి చేసిన సేవా కార్యక్రమాలు మరువ లేనివని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఐదు లక్షల రూపాయలు పైగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ గ్రంథాలయం అంగన్వాడి కేంద్రానికి ఇనుప బీరువా మరియు వృద్ధులకు దుప్పట్లు ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు బుక్స్ మెటీరియల్స్ మరియు మరియు ఆర్థిక సహాయం నిరుపేదలకుఆర్థిక సహాయం అందించారని ఈ సందర్భంగా తెలిపారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ గ్రామీణ ప్రాంతాలు గుర్తుంచుకొని మండలంలో అనేక మోనిక సదుపాయాలు విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు పూర్ణ కంటి దాసు పోశం శ్యామ్ కుమార్ పాల్గొన్నారు

## లక్ష పాఠశాలలో బాలల దినోత్సవం



*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 14:*

హాలియా మున్సిపాలిటీలోని లక్ష ఉన్నత పాఠశాలలో బాలల దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని సమాజంలోని మంచిని తీసుకొని చెడును వదిలేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృత కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగేండ్ల విజయభాస్కర్ రెడ్డి, సర్వనేని సతీష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లో అఖండ మెజార్టీతో పొందడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

*పెద్దవూర నవంబర్ 14 ప్రభాత వార్త*

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి డివిజన్లో అత్యధిక మెజార్టీ రావడం పట్ల మండల పరిధిలోని పోతునూర్ గ్రామంలో మండల యూత్ అధ్యక్షుడు రేపాకుల సాయి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు స్వీట్స్ పంచి , బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడారం యాదయ్య, తుమ్మ శ్రీనివాసులు, రెడ్డి నరసింహ, మేడారం సత్యనారాయణ, బురం వెంకటేశ్వర్లు, రెడ్డి శ్రీనివాసులు, భూతరాజు సైదులు,చిలుముల విజయ్, నీలం వెంకటేశ్వర్లు,మేడారం నాగరాజు, చింతల బయన్న, యూట్యూబ్ సాయి, శేషగిరిరావు, తెలపాటి మధు, దున్న యశ్వంత్,మేడారం వెంకటయ్య, గడ్డం వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



*తుర్కపల్లి ,నవంబర్ 14 ప్రభాతవా*

త్తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడంతో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భవిత కేంద్రంను సందర్శిం చిన సీడీపీఓ

*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి నారపరాజు దయామణి శుక్రవారం మండ లంలోని కొత్త లింగాల భవిత కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె కేంద్రం నిర్వహణ,పిల్లల ఆరోగ్యం,బోధన వంటి అంశాలను ఐఆర్పీ కోఆర్డినేటర్ అనితను అడిగి తెలుసుకున్నారు.అడిష నల్ కలెక్టర్ భవిత కేంద్రానికి మంజూరు చేసిన సివిల్ వర్క్స్ పనులను పరిశీలిం చారు.అనంతరం పిల్లలతో ముచ్చటిం చారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.తొలుత కొత్త లింగాల పాఠశా ల, అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొని వేడుకల విశిష్టతను వివరించారు.బాల ల హక్కులను చాటిచెప్పారు.

## రైతులకు సేవలు అందించడమే లక్ష్యం

*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో శుక్రవా రం 72వ,సహకార వారోత్స వాలు ప్రారంభ మయ్యాయి.సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం జెండాను ఎగురవేసి వారోత్స వా లను లాంఛనంగా ప్రారంభించారు. సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చై ర్మన్ వీరభద్రం కోరారు.సొసైటీ సమగ్ర అభివృద్ధి,రైతులకు మెరుగైన,నాణ్యమై సేవలు అందించి ఆదుకోవటమే లక్ష్ యం గా నిరంతరం కృషి చేస్తున్నట్టు తెలిపారు.